
సాహిత్యం
గత వారం రోజుల్లో వెలువడిన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

పెరుగుతున్న కొవిడ్ కేసులు - కొత్త వ్యాక్సిన్ అవసరం




: fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
05-06-2025 గురువారం

## రైతుల ప్లాట్లకు ఈలాటరీ



**ఆంధ్రప్రదేశ్** రాజధాని అమరావతిలో భూములను ఇచ్చిన రైతులకు నేడు రిటర్నబుల్ ప్లాట్లను కేటాయిం చేందుకు ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ క్రమంలో విజయ వాడలోని దిళిదీతి కార్యాలయంలో ఈలాటరీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా 15 గ్రామాలకు చెందిన 119మంది రైతులకు మొత్తం 304 ప్లాట్లు అందజేయనున్నారు. ఆన్లైన్ ర్యాండమ్ అల్గోరిథం సిస్టమ్ ద్వారా పారదర్శకంగా ఈ కేటాయింపు జరగనుంది. రైతులకు లాటరీ ద్వారా ప్లాట్లు ఈ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం 1 గంట వరకు మొదటి విడతలో కృష్ణాయపాలెం, పెనుమాక, నిడమర్రు (1,2), నవులూరు (1,2) గ్రామాలకు చెందిన రైతులకు లాటరీ ద్వారా ప్లాట్లు కేటాయిస్తారు. అనంతరం మధ్యాహ్నాం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తుళ్లూరు (1,2), అనంతవరం, నెక్కల్లు, వెలగపూడి, వెంకట పాలెం, మందడం (1,2), శాఖమూరు గ్రామాల రైతులకు కూడా అదే విధంగా ప్లాట్లు పంపిణీ చేస్తారు. ఇది పూర్తిగా డిజిటల్ విధానంలో, లైవ్ స్ట్రీమింగ్ ద్వారా జరుగుతుండటం విశేషం. రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తామన్న హామీ రైతులు ఇచ్చిన భూమికి గాను రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తామన్న హామీని అమలు చేసే దిశగా ఈ లాటరీ ప్రోగ్రాం ఒక ముఖ్యమైన మెట్టు. చాలా కాలంగా భూసమర్పణ చేసిన రైతులు ప్లాట్ల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో, ఈ చర్య వారికి న్యాయం జరిగిందనే భావనను కలిగిస్తుంది. అమరావతి ప్రాంత అభివృద్ధికి కేంద్రంగా ఉన్న ఈ గ్రామాల రైతులు, ఈలాటరీ ద్వారా తమకు అంచనా వేసిన స్థలాన్ని పొందగలగడం ద్వారా భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు అవుతారు.

## తెలంగాణ లో ఐపీఎస్ అధికారుల బదిలీ




తెలంగాణ రాష్ట్రం లో పోలీసు వ్యవస్థలో ప్రముఖ మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ, వారికి కొత్త బాధ్యతలు అప్పగించింది. ఈ బదిలీలు ప్రస్తుత పోలీసు పరిపాలనలో కీలక మలుపు కావచ్చు అనే అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. కొత్తగా బదిలీ అయిన సీనియర్ అధికారుల వివరాలు: పోలీస్ అకాడమీ డైరెక్టర్ గా అభిలాష బిస్త్, మహిళా భద్రత విభాగం, సీఐడీ అదనపు డీజీగా చారు సిన్హా, ఎఫ్ఎస్ఎల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ గా శిఖా గోయల్ కొనసాగనున్నారు. హైదరాబాద్ సిటీ ఎస్బీ డీసీపీగా ఉన్న చైతన్యకుమార్ ను సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా నియమించింది. ఇప్పటి వరకు ఆ పదవిలో ఉన్న కాంతిలాల్ సుభాష్ ను కుమురం భీం ఆసిఫాబాద్ ఎస్పీగా స్థానచలనం కల్పించింది. అలాగే మైనార్టీ వెల్ఫేర్ లో ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న తఫ్సీర్ ఇక్బాల్ ను చార్మినార్ రేంజ్ డీఐజీగా బదిలీ అయ్యారు. మెదక్ ఎస్పీగా డీవీ శ్రీనివాసరావుకు స్థానచలనం కలిగింది.

## ప్రధాని మోదీ ప్రారంభించిన అరావళీ గ్రీన్ వాల్ ప్రాజెక్ట్



ఈ రోజు అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దక్షిణ ఢిల్లీలో అరావళీ గ్రీన్ వాల్ ప్రాజెక్ట్‌ను రీలాంచ్ చేశారు ప్రధాని నరేంద్ర మోదీ. ఈ కార్యక్రమంలో భాగంగా ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భగవాన్ మహావీర్ వనస్థలి పార్క్‌లో మర్రిచెట్టును నాటారు ప్రధాని మోదీ. దేశంలో పచ్చదనం వెల్లివిరిసేలా ఎన్డీఏ ప్రభుత్వం చెట్లు నాటే కార్యక్రమాలను చేపట్టింది. అరావళీ పర్వత శ్రేణులు విస్తరించిన హర్యానా, రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీ రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లో చెట్లు పెంచి అడవులను పెంచి పర్యావరణ పరిరక్షణ లక్ష్యంతో కేంద్రం ఈ గ్రీన్ బెల్ట్ కార్యక్రమం కొనసాగిస్తోంది. ఈ ప్రాజెక్ట్ రీ లాంచింగ్ కార్యక్రమంలో నాలుగు రాష్ట్రాల సీఎంలు పంచుకున్నారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ప్రధాని మోదీతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హర్యానా సీఎం నాయబ్ సింగ్ సైనీ దాద్రిలో ఈ కార్యక్రమంలో పాల్గొనగా, గుజరాత్‌లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ కేడాలో, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ రామ్‌గఢ్‌లో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆఫ్రికాలోని "గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్ట్ ఆదర్శంగా.. అరావళి పర్వత శ్రేణుల వెంబడి 700 కిలో మీటర్ల పరిధిలో కొన్ని దశాబ్దాలుగా పర్యావరణ సమతుల్యత క్షీణిస్తున్న నేపథ్యంలో అరావళీ గ్రీన్ వాల్ ప్రాజెక్ట్‌కు తిరిగి ఊపిరిలూదుతోంది కేంద్రం. ఆఫ్రికాలోని పశ్చిమ సెనెగల్ నుంచి తూర్పు జిబౌటి వరకు అమలుచేస్తున్న "గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్ట్ ప్రేరణపొందిన భారత్ అరావళీ గ్రీన్‌వాల్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది. పచ్చదనం పెంపు – చెట్లు నాటి పర్యావరణాన్ని పునరుద్ధరించడం. అరావళీ గ్రీన్ వాల్ ప్రాజెక్ట్‌ను మళ్లీ ఊపిరిలూదుతూ ప్రారంభించిన ప్రధాని మోదీ, దేశవ్యాప్తంగా పచ్చదనంపై దృష్టిపెట్టారు. పర్యావరణ పరిరక్షణ

>>2

## నేడు ఒక్కరోజే ఒక కోటి మొక్కలు నాటే కార్యక్రమం

ప్రకృతి మన అందరి బాధ్యత అని, దాన్ని కాపాడేందుకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యావరణ దినోత్సవం సందర్భంగా భావోద్వేగంగా స్పందించారు. ట్విట్టర్ వేదికగా (ప్రస్తుతం ఎక్స్) చేసిన పోస్ట్‌లో ఆయన ప్రకృతి పరిరక్షణపై ప్రజలకు గట్టిగా సందేశమిచ్చారు. అడవులు మన సంపద, వాటిని కాపాడుకోవాలి. నీటి వనరుల్ని జాగ్రత్తగా చూసుకోవాలి. ఇవన్నీ మన బాధ్యతల్లో భాగం అని చంద్రబాబు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిందని తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం నేడు సందర్భంగా ఒక్కరోజే కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అందరూ చొరవతో పాల్గొనాలని పిలుపునిచ్చారు. "పచ్చటి పరిసరాలుంటేనే ఆరోగ్యకరమైన జీవితం ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. స్వచ్ఛాంధ్రలో భాగంగా మాస్టర్ ప్లాన్ స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి తోడుగా స్వచ్ఛాంధ్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పరిశుభ్రతపై ఉద్యమం నడుస్తున్నట్టు వెల్లడించారు. చెత్తను ఇంధనంగా మార్చే కార్యక్రమాల ద్వారా పర్యావరణాన్ని మరింత పటిష్టంగా కాపాడుతున్నట్టు చెప్పారు. ప్లాస్టిక్ కాలుష్యం నిర్మూలనే ప్రధాన లక్ష్యం

ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ప్లాస్టిక్ కాలుష్యం నిర్మూలనే ప్రధాన థీమ్‌గా నిర్ణయించారు. అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా బాధ్యత తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. "ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు మేము కృషి చేస్తాం" అని ఆయన అన్నారు. వనమహోత్సవంలో సీఎం, డిప్యూటీ సీఎం పాల్గొనబోతున్నారు ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమరావతిలో వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ప్రకృతి పరిరక్షణలో వారి చొరవ ప్రజలకు మంచి మార్గదర్శకంగా నిలుస్తుందని ఆశిస్తున్నారు.




## మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించిన సీఎం సిద్దరామయ్య

కర్ణాటక రాజధాని బెంగళూరులో జరిగిన ఆర్సీబీ (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు) జట్టు విజయోత్సవాల సందర్భంగా 11 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మరో 47 మంది గాయపడ్డారు. ఈ ఘటన యావత్ క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారంతా 40 ఏళ్ల లోపు వారే కావడం గమనార్హం. వీరిలో 13 ఏళ్ల బాలిక అత్యంత పిన్న వయస్కురాలు. ముగ్గురు టీనేజర్లు, 20 నుంచి 30 ఏళ్ల మధ్య వయసున్న ఆరుగురు ఈ ఘటనలో ప్రాణాలు విడిచారు. మృతులను దివ్యాంశి (13), దొరేశ (32), భూమిక్ (20), సహన (25), అక్షత (27), మనోజ్ (33), శ్రావణ్ (20), దేవి (29), శివలింగ (17), చిన్మయి (19), ప్రజ్వల్ (20)గా గుర్తించారు. వీరంతా తమ అభిమాన జట్టు విజయాన్ని ఆస్వాదించడానికి స్నేహితులతో కలిసి వచ్చారు. వీరిలో చాలా మంది బెంగళూరు నగరానికి చెందినవారు కాగా, కొందరు ఇతర జిల్లాల నుంచి కూడా తరలివచ్చారు. సన్మాన కార్యక్రమం అత్యుత్సాహంతో ప్రారంభమైన సంబరాలు, క్షణాల్లో విషాదంగా మారడానికి భద్రతా ఏర్పాట్ల వైఫల్యమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. హడావుడిగా చేసిన ఏర్పాట్లు, సరైన ప్రణాళిక లేకపోవడం, అంచనాలకు మించి అభిమానులు తరలిరావడం ఈ దుర్ఘటనకు దారితీశాయని తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం విధానసౌధలో జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం కూడా విమర్శలకు తావిస్తోంది. గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ సీఎం సిద్దరామయ్య,

>>2


## మందగించిన రుతుపవనాలు మళ్ళీ ఎండ వేడి



రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు ఈ మధ్య కాలంలో గణనీయంగా మారిపోయాయి. సాధారణంగా జూన్ మొదటి వారంలో నైరుతి రుతుపవనాలు ప్రబలంగా ప్రవేశించి దేశం అంతటా వర్షాలు కురవడం జరుగుతుంది. అయితే ఈ ఏడాది ఈ రుతుపవనాలు కొంత ముందుగానే దక్షిణాంధ్రను తాకినప్పటికీ, అనూహ్యంగా నెమ్మదించిపోయాయి. దీని ప్రభావం వలన ఆశించిన వర్షాలు ఆలస్యం కావడంతో మళ్లీ వేసవికాల వాతావరణ లక్షణాలు ఎదురవుతున్నాయి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న పరిస్థితి వాతావరణ శాఖ వివరాల ప్రకారం, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి మించిన స్థాయిలో నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు 38 నుంచి 40 డిగ్రీల సెల్సియస్ వరకు చేరుకుంటున్నాయని వెల్లడించారు. ఈ నెల 10వ తేదీ తర్వాతే రుతుపవనాల్లో మళ్లీ కదలిక వచ్చి, అవి చురుగ్గా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వాతావరణంలోని అస్థిరత – ఉరుములు, ఈదురుగాలుల వానలు పగటి వేడి పెరగడం, ఆపై సాయంత్రం సమయంలో చల్లటి గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పలుచోట్ల కురుస్తున్నాయి. ఈ రోజుల్లో పగటి ఉష్ణోగ్రతలు 36 నుంచి 40 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే, రుతుపవనాలు విస్తరించే క్రమంలో ఇలా మధ్యమధ్యలో కొన్ని రోజుల పాటు విరామం తీసుకోవడం అనేది సాధారణ ప్రక్రియేనని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వాతావరణ శాఖ నిపుణులు వివరిస్తున్నారు. రైతుల నిరీక్షణ – వ్యవసాయానికి అనుకూల వాతావరణం ఎప్పటికి? ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల కారణంగా పగటివేళల్లో ఉక్కపోత, రాత్రివేళల్లో తేలికపాటి చల్లదనం, సాయంత్రం వేళల్లో అకస్మాత్తుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. జూన్ రెండో వారం నుంచి వర్షాలు పుంజుకుని, వ్యవసాయ పనులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మట్టి తేమ పెరగడం, విత్తనాలు నాటడానికి అవసరమైన వర్షపాతం లభించడంతో వ్యవసాయ కార్యకలాపాలు ఊపందుకోవచ్చని రైతుల అభిప్రాయం.

## పెరుగుతున్న కొవిడ్ కేసులు - కొత్త వ్యాక్సిన్ అవసరం

అమెరికా సహా పలు దేశాల్లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతున్నవేళ, వైరస్ ను ఎదుర్కొనేందుకు



పెరుగుతున్న కొవిడ్ కేసులు - కొత్త వ్యాక్సిన్ అవసరం

అమెరికా పరిశోధకులు "ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశారు. నిరంతరం తన స్వరూపాన్ని మార్చుకుంటున్న సార్స్‌కోవ్2, హెచ్5ఎన్1 వైరస్, బీ5వి1) లను సమర్థంగా అడ్డుకోగలిగే, సరికొత్త వ్యాక్సిన్‌ను పరిశోధకులు తయారుచేసినట్టు తెలిసింది. పరిశోధకులు ఎలుకలపై ప్రయోగాలు చేయగా, సార్స్‌కోవ్2లో అనేక రకాల జాతులకు వ్యతిరేకంగా బలమైన రోగ నిరోధక వ్యవస్థను కొత్త వ్యాక్సిన్ ప్రేరేపించింది. నూతన్ద్విళివితి వ్యాక్సిన్ అభివృద్ధి అమెరికా పరిశోధకులు అభివృద్ధి చేసిన కొత్త్ద్విళివితి వ్యాక్సిన్ ద్నిజు2 మరియు బీ5వి1 వంటి వైరస్‌లపై ప్రభావవంతంగా పనిచేసేలా రూపుదిద్దుకుంది. ఈ వ్యాక్సిన్: వైరస్ మార్పులకు కూడా స్పందించేలా రూపొందించారు. తక్కువ మోతాదులోనే బలమైన రోగ నిరోధక ప్రతిస్పందనను కలిగిస్తోంది. ఉత్పత్తి వ్యయాన్ని గణనీయంగా తగ్గించగలగడం దీని ప్రత్యేకత. ప్రయోగాలు: ఎలుకలపై విజయవంతం పరిశోధకులు ఎలుకలపై చేసిన ప్రయోగాల్లో, ఈ టీకా వివిధ జు2 వేరియంట్లపై బలమైన ఇమ్యూన్ స్పందనను చూపించింది. ఇదే టీకాను మనుషులపై ప్రయోగాలకు తీసుకెళ్లే ముందు కీలక దశగా పరిగణిస్తున్నారు. 40 రెట్లు తక్కువ మోతాదే సరిపోతుంది సాంప్రదాయ వ్యాక్సిన్లతో పోలిస్తే, ఈ టీకాకు 40 రెట్లు తక్కువ మోతాదు సరిపోతుందని నిపుణులు తెలిపారు. దీని వలన: ఎక్కువ మందికి తక్కువ వ్యయంతో టీకా అందించవచ్చు. టీకా అందుబాటును పెంచొచ్చు. అప్‌డేట్‌లో సమయం అవసరం – పరిశోధకుడి వ్యాఖ్య పరిశోధకుడు సురేశ్ కూచిపూడి మాట్లాడుతూ, "టీకాను ప్రతి కొత్త వేరియంట్‌కు అనుగుణంగా అప్‌డేట్ చేయడానికి కొంత సమయం పడుతుంది. కానీ ఈ కొత్త టీకా భవిష్యత్తులో వచ్చే వైరస్‌లకు ముందుగానే కొంత రక్షణ కలిగించగలదు" అని చెప్పారు. ఈ టీకా ప్రస్తుతం ప్రయోగ దశలో ఉన్నప్పటికీ, భవిష్యత్తులో గ్లోబల్ పాండెమిక్‌లను ఎదుర్కొనే అత్యంత కీలక ఆయుధంగా మారే అవకాశముంది. ఈ వ్యాక్సిన్ విజయవంతమైతే, అది ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తుంది.

## కీలక అంశాలపై నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం

నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం కీలక అంశాలపై చర్చించేందుకు ఇవాళ సచివాలయంలో సమావేశం కానుంది. మధ్యాహ్నాం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగుల పెండింగ్ సమస్యలు, వానాకాలం సాగు తదితర అంశాలపై ప్రధానంగా చర్చ జరగనుంది. సంక్షేమ పథకాల అమలు సహా కీలక అంశాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు. రాజీవ్ యువ వికాసం, ఉద్యోగుల సమస్యలు, హ్యామ్ రహదారులు, కాళేశ్వరం ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉంది. రాజీవ్ యువ వికాసం పథకం లో ఐదు లక్షల మందికి లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం భావించగా, అంచనాలకు మించి సుమారు పదహారున్నర లక్షల దరఖాస్తులు వచ్చాయి. మొదటి విడతలో రూ.లక్ష వరకు కేటగిరీ లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవాన ప్రారంభించాలని భావించినప్పటికీ గందరగోళం తలెత్తే అవకాశం ఉన్నందున వాయిదా వేశారు. మరికొంతమందికి లబ్ధి చేకూర్చేలా నిర్ణయాలు తీసుకునే అంశంపై చర్చించే అవకాశం ఉంది. గృహ నిర్మాణానికి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వేగంగా అమలు చేయడానికి ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి సగటున 3,500 ఇల్లు మంజూరు చేయాలని ప్రణాళిక. ఇప్పటివరకు దాదాపు రెండున్నర లక్షల మందికి మంజూరు పత్రాలు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా గృహ నిర్మాణానికి అవసరమయ్యే ఇసుక, ఇటుక, స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిని తక్కువ ధరకే లభించేలా చర్యలు తీసుకోవాలని కేబినెట్‌లో చర్చ జరగనుంది. ఇది లబ్ధిదారులకు భారీ ఊరట కలిగించనుంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు, ఇతర బెనిఫిట్లపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది.

>>2

## యూరియా బస్తాల కోసం రైతులు ఎదురుచూపులు



వేసవి ముగిసిపోయి వానాకాలం సీజన్ ప్రారంభమైంది. ఈ సమయంలో తెలంగాణలోని రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై, పొలాల్లో పంటల సాగు పనులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. పంట వేయడం ప్రారంభించిన తర్వాత అది పెరిగిన దగ్గరి నుంచి చీడపీడలు పట్టకుండా ఉండేందుకు యూరియా వంటి రసాయనాలను రైతన్నలు పిచికారీ చేస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు ఆ యూరియా సమీకరణ సమస్యగా మారనుంది. కేంద్రం ప్రతినెలా నిర్ణీత కేటాయింపులు సరిగ్గా సరఫరా చేయడం లేదు. ఇప్పటికే ఏప్రిల్ మే నెలల కోటాలో భారీగా కోత విధించగా, ఈ నెలలోనూ అదే పరిస్థితి కనిపిస్తుండటంతో వ్యవసాయ శాఖ వర్గాల్లో ఆందోళన మొదలైంది. ప్రస్తుత వానాకాలం సీజన్ కోసం తెలంగాణకు 9.80 లక్షల టన్నుల యూరియాను కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం సీజన్ ఆరంభానికి ముందే 5 లక్షల టన్నుల నిల్వ చేసి డిమాండుకు తగ్గట్లుగా మార్క్ ఫెడ్ ద్వారా యూరియా పంపిణీకి ప్రణాళికలు చేసింది. దిగుబడులపై ప్రభావం ఏప్రిల్ నెలకు 1.70 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, కేంద్రం కేవలం 1.22 లక్షల టన్నులే పంపింది. మిగిలిన 48 వేల టన్నులు మే నెల కోటాలో భర్తీ చేస్తారన్న నమ్మకంతో అధికారులు ఎదురు చూశారు. కానీ మే నెలలోనూ 1.60 లక్షల టన్నుల కేటాయింపు ఉండాల్సి ఉండగా, కేవలం 94 వేల టన్నులే వచ్చాయి. అలా 66 వేల టన్నుల కోత విధించబడింది. ఏప్రిల్



యూరియా

నెలలో 48 వేల టన్నులు, మే నెలలో 66 వేల టన్నుల ఇలా రెండు నెలల కోటాలో 1.14 లక్షల టన్నులను కోత పెట్టారు. ఈ నేపథ్యంలో, రైతులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పంటలు ఎదిగే ముఖ్య దశలో నత్రజని ఎరువు లేకపోవడం,

>>2

# కీలక అంశాలపై నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం



>> ఉద్యోగ సంఘాల నుంచి ఈ విషయంలో కొద్ది కాలంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుండటంతో, దీనిపై సానుకూలంగా స్పందించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని సమాచారం.సాగు ఏర్పాట్లపై ఈ ఏడాది వానాకాలం సాగు ఏర్పాట్లపై కూడా మంత్రివర్గం సమీక్షించనుంది. యూరియా సరఫరాలో కేంద్రంరుతో సమస్యలు తలెత్తుతున్న వేళ, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చర్చించనున్నారు. అదే విధంగా రైతు భరోసా పథకం అమలులో పారదర్శకత ఉండేలా మార్గదర్శకాలు సిద్ధం చేసే అవకాశం ఉంది.కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్, ఎన్‌డీఎస్ ఏ నివేదికలపై మంత్రివర్గంలో చర్చించనున్నారనీ నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇంజినీర్లు, నీటి పారుదల అధికారులపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. బాధ్యులపై ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశంపై కేబినెట్‌లో చర్చిస్తారని తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్ డీఎస్ ఏ, విజిలెన్స్ నివేదికలపై నీటి పారుదల శాఖ మంత్రివర్గ సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేన్ ఇవ్వనుంది.

# భూభారతి మీ ఇంటి వద్దకే రెవెన్యూ అధికారులు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి ఒక కీలక నిర్ణయం తీసుకుంది. నేటి నుంచి భూభారత్తి కార్యక్రమాన్ని 28 జిల్లాల్లోని 28 మండలాల్లో ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. భూభారతిని ద్వారా భూముల రికార్డుల నియమితీకరణ, రైతులకు భూసంబంధిత సమస్యలపై స్పష్టత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సుల్లో భాగంగా, రైతుల నుంచి భూమికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి, వాటిని శాశ్వతంగా పరిష్కరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమం ద్వారా భూ వివాదాలు, వారసత్వ సమస్యలు, పట్టాదారు పాసు పుస్తకాల్లో పొరపాట్లు వంటి అంశాలపై స్పష్టత రావడానికి అవకాశం ఉంది. ప్రభుత్వం రైతులకు న్యాయం చేయడమే కాకుండా భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సంకల్పించింది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ప్రతి జిల్లాలోని కలెక్టర్లు ఈ సదస్సుల్లో సక్రియంగా పాల్గొని, రైతుల సందేహాలు నివృత్తి చేయాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూభారతి ద్వారా భూములపై న్యాయమైన నిర్ణయాలు తీసుకుని రైతులకు భద్రత కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ కార్యక్రమం అమలుతో భూసంబంధిత పరిపాలనలో పారదర్శకత పెరిగి, రైతులకు శాంతి, భద్రత కలిగేలా మారే అవకాశం ఉంది.

# బడిగంటకు వేళాయె..



పాఠశాలలు మొదలయ్యే సమయం దగ్గం పడుతోంది, కొత్త సంవత్సరం, కొత్త క్లాస్, కొత్త టీచర్లు అన్నదీ పిల్లల్లో ఒకింత ఉత్సాహానికీ, ఒకింత భయానికీ కారణమవుతుంది. ముఖ్యంగా కొందరికి ప్రత్యేకంగా ఓ సబ్జెక్ట్ అంటేనే భయమేస్తుంది. గణితం, సైన్స్ వంటి సబ్జెక్ట్స్ ముందే కళ్లముందు ఊహించుకుని పాఠశాలకు వెళ్లాలంటే భయం కలుగు తుంది. ప్రస్తుతం సెలవుల సమయం, ఇదే సరైన టైం మన బలహీనతలు తెలుసుకొని, వాటిపై క్రమంగా కృషి చేయడానికి. ఉదాహరణకు మీకు గణితం మీద భయం ఉంటే, చిన్న క్లాసుల సిలబస్‌ను తిరిగి చదవండి. చిన్న చిన్న ప్రాబ్లెమ్స్ ప్రాక్టీస్ చేయండి. వీడియోలు చూడండి. అలాగే, మీకు నచ్చిన సబ్జెక్ట్ పై మరింత ఆసక్తిగా ప్రాజెక్టులు, కథలు, ప్రాక్టికల్ అంశాలు చూసేందుకు ప్రయత్నించండి. అది మీలో జిజ్ఞాసను పెంచుతుంది. మార్షల్ ఆర్ట్స్ ఇప్పటికే క్లాసులు ప్రారంభమయ్యే సమయం దగ్గరపడుతున్నందున, విద్యతో పాటు మీలోని ప్రతిభను వెలికితీసే ఏదైనా ఒక ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీని ఎంచుకోవడం ఎంతో అవసరం. మీకు నచ్చిన హాబీని ఎంచుకోవడం కూడా మంచి మార్గం! చిన్న చిన్న కవితలు, కథలు రాయడం, ఫొటోల సేకరణ వంటివి చేయండి.సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, వాలంటీర్లుగా పని చేయడం ఇష్టం అయితే అమ్మానాన్నలు, టీచర్లకు ఆ విషయం చెప్పి ముందుకు వెళ్లండి.స్పెల్లింగ్స్, ఒలింపియాడ్స్, శ్లోకాల పోటీలు వంటి వాటికి సిద్ధం కాగలరేమో చూడండి.యోగా, మార్షల్ ఆర్ట్స్ వంటివి ఆసక్తి ఉందేమో చెక్ చేసుకోవడం ఉత్తమం.

# యూరియా బస్తాల కోసం రైతులు ఎదురుచూపులు

>> దిగుబడులపై ప్రభావం చూపే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వ్యవసాయశాఖ ఈ పరిస్థితిని గమనించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ, వెంటనే చర్యలు ప్రారంభించింది. మే 19న అదనపు సంచాలకుడు దిల్లీ వెళ్లి కేంద్ర అధికారులతో సమావేశమయ్యారు. అలాగే మే 26న వ్యవసాయ శాఖ తరపున అధికారిక లేఖ పంపించారు. ఇక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి హర్షవర్ధన్ కు లేఖ రాసి, తక్షణమే సరఫరా పెంచాలని విజ్ఞప్తి చేశారు.అయినా జూన్ నెలకు కేటాయించిన 1.70 లక్షల టన్నులలో, బుధవారం (జూన్ 5) వరకు రాష్ట్రానికి కేవలం 3 టన్నులే చేరాయి, మిగతా సరఫరా విషయంలో స్పత లేకపోవడంతో ఆందోళన మరింత తీవ్రమైంది.

# ప్రధాని మోదీ ప్రారంభించిన అరావళీ గ్రీన్ వాల్ ప్రాజెక్ట్

>> దేశాభివృద్ధిలో ఒక భాగంగా తీసుకుంటూ, ప్రకృతిని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరినీ భాగస్వామిగా చేసేందుకు ఈ ప్రాజెక్ట్ నిదర్శనంగా నిలుస్తోంది. ప్రాజెక్ట్ లక్ష్యాలు: మట్టి ధ్రూవీకరణ – ఎరిమి, ఎండిపోయే నేలలను ప్రొటెక్ట్ చేయడం వాతావరణ మార్పులకు ఎదురొద్దం – వర్షాభావ ప్రాంతాల్లో తేమను నిలిపివేయడం స్థానిక జీవవైవిధ్య సంరక్షణ – జంతువులకు నివాస ప్రాంతాల పునరుద్ధరణ స్థానిక రైతులకు జీవనోపాధి – అగ్రో ఫారెస్ట్రీ ద్వారా ఆదాయం పెంపు ఒక్కో వ్యక్తి ఒక చెట్టు నాటి, దాన్ని తాము గుర్తించుకునే పేరుతో పిలవడం చెట్టు పెరిగే వరకు దానికి తాము తల్లిదండ్రుల్లా ఉండటం దీని ద్వారా వ్యక్తిగత భాగస్వామ్యం పెరిగి, పర్యావరణ శ్రద్ధ వ్యక్తిగతంగా మారుతుంది.

# 32 మంది విద్యార్థుల సస్పెన్షన్ రద్దు చేసిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్



ఢిల్లీ పబ్లిక్ స్కూల్–ఫీజు వివాదంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు బకాయిల కారణంగా 32 మంది విద్యార్థులను సస్పెండ్ చేసినట్లు ఇటీవల వార్తలొచ్చినప్పటికీ, తాజాగా ఆ నిర్ణయాన్ని రద్దు చేసింది. ఈ విషయాన్ని ఢిల్లీ హైకోర్టు కు స్వయంగా తెలియజేసింది. పెరిగిన ఫీజులు చెల్లించనందుకు 32 మంది విద్యార్థులను ద్వారకలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సస్పెండ్ చేసింది. దీంతో ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఆమోదించని ఫీజులను వసూలు చేస్తున్నారని, గతంలో ఉన్న నెలవారీ ఫీజు రూ.7,000 నుంచి రూ. 9,000కు పెంచారని ఆరోపించారు. అఫిడవిట్ దాఖలు కాగా, పేరెంట్స్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి సచిన్ దత్తా తీర్పును ప్రకటించనున్న తరుణంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వెనక్కి తగ్గింది. విద్యార్థులను తొలగించిన సస్పెన్షన్ ఉత్తర్వును మేం ఉపసంహరించుకున్నాం. సోమవారం ఆ మేరకు అఫిడవిట్ కూడా దాఖలు చేశాం అని స్కూల్ తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు.

మరోవైపు స్కూల్ జాబితా నుంచి తొలగించిన 32 మంది విద్యార్థులను వెంటనే తిరిగి చేర్చుకోవాలని ద్వారకా ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు విద్యా శాఖ డైరెక్టరేట్ ఆదేశాలు జారీ చేసింది. స్కూల్ చర్యలు కోర్టు ఆదేశాలను ఉల్లంఘించాయని, విద్యా శాఖ అనుమతి లేకుండా ఫీజు పెంపు నిషేధమని, ఫీజు సమస్యల పరంగా విద్యార్థులపై ఎలాంటి వివక్ష చూపకూడదని ఆ ఉత్తర్వులో పేర్కొంది. హైకోర్టు ఈ ఘటనపై మరోసారి దృష్టి సారిస్తూ, విద్యా సంస్థలు విద్యార్థుల పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ప్రస్తావించింది. ఫీజుల విషయంలో సమస్యలు ఉన్నా, విద్యను అడ్డుకునే విధంగా చర్యలు తీసుకోకూడదని కోర్టు అభిప్రాయపడింది.

# డేటింగ్ యాప్స్ లో మోసపోతున్న యువత



ఇటీవల కాలంలో డేటింగ్ యాప్స్, మ్యాట్రీమోనియల్ సైట్లు, జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.ముఖ్యంగా వీటిని దుర్వినియోగం చేస్తున్న కొంతమంది కీలేడీల్లు (లేడీ మోసగాళ్లు) పురుషుల జీవితాలను చీకట్లోకి నెట్టేస్తున్నారు. ప్రేమ పేరుతో వల వేసి, దగ్గరగా వచ్చి, తరువాత వారిని మానసికంగా, ఆర్థికంగా దోచుకుంటున్నారు. ఈ ఘటనలు పోలీసులకు చేరిన కొద్ది కేసులు మాత్రమే. మిగతావి బాధితుల పరువు కోసం వెలుగులోకి రావడం లేదు.వీరిలో అధిక శాతం రెండో పెళ్లికి సిద్ధమైన వారు, వివాహేతర బంధాలకు అలవాటు పడిన వారే ఉండటం విశేషం. ఒంటరిగా ఉంటున్న విశ్రాంత ఉద్యోగులే బాధితుల జాబితాలో ఎక్కువగా ఉన్నట్లు ఓ పోలీసులు అధికారి ఒకరు చెప్పారు.ఇలా మోసపోయిన వారిలో ఎక్కువ మంది బయటకు తెలిస్తే పరువుపోతుందనే ఆందోళనకు గురై వారిలో వారే నరకం అనుభవిస్తున్నారు. ఇలా ఆందోళన చెందినప్పుడు అకస్మాత్తుగా అధిక రక్తపోటు కు గురైనప్పుడు అసలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ 20 రోజుల్లోనే 1314 సెక్స్ టార్షన్ కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం



చేసుకోవచ్చు. బయటకు రానివి ఇంకా ఎన్నో. వీడియో కాల్ ఈ వలపు లేడీల్లు అని పిలవబడుతున్న వారు సామాన్యంగా అర్ధరాత్రి వరకూ ఆన్‌లైన్‌లో యాక్టివ్‌గా ఉండే వ్యక్తులను టార్గెట్ చేస్తూ తమ ఆట ప్రారంభిస్తారు.ఇలాంటి కేసుల్లో తాజాగా వెలుగులోకి వచ్చిన ఉదంతం ఒకటి ప్రజలను తీవ్రంగా కలచివేస్తోంది. హైదరాబాద్‌కు చెందిన 65 ఏళ్ల ఉద్యోగ విరమణ పొందిన వ్యక్తి ఓ రోజు రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో, అనుకోకుండా వాట్సాప్‌లో ఓ వీడియో కాల్ వచ్చింది. కాల్ చేసినవారు ఓ యువతి. మొదట్లోరాంగ్ నంబర్ అని చెప్పి కాల్ కట్ చేసిన ఆమె, మరుసటి రోజు మళ్లీ మెసేజ్ చేసి సార్రీ అంటూ మాట్లాడటం మొదలుపెట్టింది. ఆ తర్వాత వారి మధ్య మాటలు పెరిగి, సన్నిహితంగా మారే స్థాయికి చేరాయి.ఇటీవల గుర్తించారు దీంతో పాటు ఇద్దరూ వీడియో కాల్‌లలో నగ్నంగా మాట్లాడేంతగా సంబంధం పెరిగింది. ఇదే అవకాశంగా తీసుకున్న ఆమె, తాను స్టాక్ మార్కెట్ బ్రోకర్‌ని అంటూ నమ్మించి, పెట్టుబడి పేరిట రూ.1.5 కోట్ల మేర డబ్బు తీసుకుంది.వెబ్ సైట్లు, యాప్‌లను అడ్డాగా మార్చుకొని కొందరు యువకులు, మహిళలు సెక్స్ టార్షన్ కుపాల్పడుతున్నట్లు పోలీసులు ఇటీవల.

# జవాన్‌ను కిడ్నాప్ చేసిన బంగ్లాదేశీయులు



పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లా నుర్పుర్ ప్రాంతంలో సంచలనాత్మక ఘటన చోటు చేసుకుంది. సరిహద్దు వద్ద గస్తీ కాస్తున్న 36వ బెటాలియన్‌కు చెందిన బీఎస్ఎఫ్ జవాన్ ను బంగ్లాదేశ్‌కు చెందిన ముష్కరులు కిడ్నాప్ చేశారు. కథాలియా గ్రామ సమీపంలో భారత భూభాగంలోకి చొరబడే ప్రయత్నం చేసిన బంగ్లాదేశీ గుంపును ఆపేందుకు ప్రయత్నించిన జవాన్‌ను, వారు చేతులు కాళ్లు పట్టుకుని అరటి తోట వైపు లాక్కెళ్లారు. ఈ ఘటనపై అధికార వర్గాలు వెంటనే స్పందించగా, బోర్డర్ గార్డ్స్ బంగ్లాదేశ్ జోక్యం తో కొన్ని గంటల తర్వాత జవాన్‌ను విడిచిపెట్టారు. కిడ్నాప్ చేసింది వారే బీఎస్ఎఫ్ అధికారిక ప్రకటన ప్రకారం, కిడ్నాప్ చేసినవారు చపాయ్ నవాబ్‌గంజ్ ప్రాంతానికి చెందినవారిగా గుర్తించారు. జవాన్‌ను అరటి చెట్టుకు కట్టేసిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నప్పటికీ, అది ఇదే ఘటనకు సంబంధించిందా అనే విషయం ఇంకా నిర్ధారణ కాలేదు. సైనికుడిని వారు కొన్ని గంటల పాటు బందీగా ఉంచినట్లు తెలిపిన బీఎస్ఎఫ్ ప్రతినిధి, ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు. ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకుని, బీఎస్ఎఫ్ తమ భద్రతా వ్యవస్థను తిరిగి సమీక్షిస్తోంది. భారత్‌బంగ్లాదేశ్ మధ్య ఉన్న స్నేహపూరిత సంబంధాల మధ్య ఇలాంటి సంఘటనలు ఈ ఘటనతో అంతర్జాతీయ సరిహద్దు భద్రతపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భారత్‌బంగ్లాదేశ్ మధ్య ఉన్న స్నేహపూరిత సంబంధాల మధ్య ఇలాంటి సంఘటనలు జరగడం భద్రతా వ్యవస్థకు హెచ్చరికగా మారింది. కిడ్నాప్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు, ఘటనకు పాల్పడిన ముష్కరులను గుర్తించే పనిలో ఉన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా, సరిహద్దు గస్తీ విధానాలు మరింత కఠినంగా ఉండాలని భద్రతా నిపుణులు సూచిస్తున్నారు.

# సాకేత్ కోర్టులో ఖైదీ దారుణ హత్య



సాకెట్ కోర్టు లాకప్‌లో గురువారం జరిగిన దారుణ హత్య ఘటన దేశ రాజధాని ఢిల్లీలో సంచలనం సృష్టించింది. సాకెట్ కోర్టులాకప్‌లో అమన్ అనే ఖైదీని ఇద్దరు సహచర ఖైదీలు దారుణంగా హత్య చేశారు. ఈ ముగ్గురు ఖైదీలు గతంలో తిహార్ జైలులో ఒకే జైలులో ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ హత్య పాత శత్రుత్వం కారణంగా జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన జైలుశాఖ మరియు న్యాయవ్యవస్థల భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. రెండు గ్రూపుల మధ్య వాగ్వాదం విచారణ కోసం తీహార్ జైలు నుంచి ఖైదీలను పోలీసులు కోర్టుకు తీసుకొచ్చారు. అక్కడ లాకప్‌లో రెండు వర్గాల మధ్య గొడవ జరిగింది. ఈ ఘర్షణలో ఇద్దరు ఖైదీలు తోటి ఖైదీపై దాడి చేసి గొంతుకోశారు. లాకప్‌లోపల రెండు గ్రూపుల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘర్షణలో అమన్ అనే ఖైదీ తీవ్రంగా గాయపడినట్లు చెప్పారు. అధికారులు వెంటనే అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అక్కడ మరణించినట్లు ప్రకటించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను విచారిస్తున్నారు. ఈ ఘటన జైలుశాఖ మరియు కోర్టు భద్రతా వ్యవస్థలపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తాయి. ప్రస్తుతం, ఈ ఘటనలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు మరియు భద్రతా చర్యలను పునరాలోచిస్తున్నారు.

# పన్నుల చెల్లింపులో రికార్డు సృష్టించిన అదాని

దేశీయ పారిశ్రామికదిగ్గజం గౌతమ్ అదానికి చెందిన అదాని గ్రూప్.. రికార్డు సృష్టించింది. లిస్టెడ్ సంస్థల పోర్ట్‌ఫోలియో ద్వారా 2025 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 74,945 కోట్ల రూపాయల పన్నులను చెల్లించింది. ఇది గత ఆర్థిక సంవత్సరం అంటే.. 2023 24తో పోల్చుకుంటే 29 శాతం అధికం. ఆ ఆర్థిక సంవత్సరంలో అదాని గ్రూప్.. మొత్తం 58,104 కోట్ల రూపాయల మేర పన్నులు చెల్లించగా..ఇప్పుడీ మొత్తం 74,945 కోట్ల రూపాయలకు చేరింది. ఈ మొత్తం దేశంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి పర్చడం, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో అదానీ గ్రూప్ ఏ స్థాయిలో భాగస్వామ్యం వహిస్తోందో.. దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.ఈ 74,945 కోట్ల రూపాయల్లో ప్రత్యక్ష పన్నుల వాటా 28,720 కోట్ల రూపాయలు. పరోక్ష పన్నుల వాటా.. 45,407 కోట్ల రూపాయలు. ఇతరత్ర పన్నుల మొత్తం818కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి. కోట్లాదిమంది ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది దేశ ఆర్థిక రాజధాని ముంబైలో మెట్రో నెట్‌వర్క్ ను నిర్మించడానికి అవసరం అయ్యే ఖర్చుతో దాదాపుగా ఇది సమానం. ఆధునిక ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి కూడా ఈ మొత్తం దాదాపు సరిపోతుంది. అలాగే కోట్లాదిమంది ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించడంలో జీవనాడిగా నిలుస్తుందని అదాని గ్రూప్ ఓ ప్రకటనలో వెల్లడించింది. అదానీ గ్రూప్ పబ్లిక్ లిస్టెడ్ సంస్థల్లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, అదానీ సిమెంట్ లిమిటెడ్, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్.. ఈ పన్నుల చెల్లింపుల్లో కీలకంగా మారాయి. పన్నుల రూపేణా వేల కోట్ల రూపాయల మేర నిధులను ప్రభుత్వ ఖజానాకు సమకూర్చాయి. పన్నుల చెల్లింపుల ద్వారానే దేశంలో మౌలిక సదుపాయాలు అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్, అదానీ పవర్ లిమిటెడ్, అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్, అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ తో పాటు ఎన్డీటీవీ, ఏసీసీ, సంఘీ ఇండస్ట్రీస్ కూడా పన్నులు చెల్లించిన లిస్టెడ్ సంస్థల జాబితాలో ఉన్నాయి. ఈ గ్రూప్.. తన ఏడు సంస్థల వెబ్‌సైట్లలో బేసిస్ ఆఫ్ ప్రిపరేషన్ అండ్ అప్రోచ్ టు ట్యాక్స్ అనే పేరుతో ఓ డాక్యుమెంట్ ను అందుబాటులో ఉంచింది. పూర్తి సమాచారం పన్నుల చెల్లింపులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఇందులో పొందుపరిచింది. ప్రపంచవ్యాప్తంగా పోర్ట్‌ఫోలియో కంపెనీలు కొనసాగించే వ్యాపార, వాణిజ్య లావాదేవీల ద్వారా వచ్చే పన్నులు, సుంకాలు, ఇతర ఛార్జీలను ప్రత్యక్ష పన్నుల జాబితాలో చేర్చిందీ సంస్థ. ఇతర స్టేక్ హోల్డర్ల నుంచి సేకరించిన పోర్ట్‌ఫోలియో కంపెనీలకు సంబంధించిన మొత్తం చెల్లింపులను ఇండైరెక్ట్ ట్యాక్సుల్లో కలిపింది. అదానీ గ్రూప్ పన్ను పారదర్శకతను సంస్థ కార్యకలాల్లో కీలకం గా పరిగణిస్తోంది. పన్నుల చెల్లింపుల ద్వారానే దేశంలో మౌలిక సదుపాయాలు మెరుగు పడతాయని భావిస్తోన్నామని పేర్కొంది. సకాలంలో పన్నుల చెల్లింపు.. తమ సంస్థ పారదర్శకత, దేశ సమగ్రాభివృద్ధిలో చిత్తశుద్ధికి అద్దం పడుతోందని వెల్లడించింది.



# బ్యాంకింగ్ రంగంలో భారీగా లేఆఫ్స్




బ్యాంకింగ్ రంగంలో లేఆఫ్స్ ఆగడం లేదు. ప్రముఖ బ్యాంకింగ్ కంపెనీ లు దశలవారీగా తమ ఉద్యోగులను ఇంటికి సాగనంపుతూనే ఉన్నాయి. దూసుకొస్తున్న ఆర్థికమాంద్య భయలతో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ కోతలు జరుగుతూనే ఉన్నాయి. ఓవైపు భయపెడుతున్న ఆర్థికమాంద్య భయం, మరోవైపు గ్లోబల్ వైడ్ గా నెలకొన్న అస్థిర పరిస్థితులు ఉద్యోగులతో పాటు కంపెనీలను కూడా ప్రశ్నార్థకంలోకి నెట్టేస్తున్నాయి. ఇప్పటికే వందలాది కంపెనీలు వేలాదిమంది ఉద్యోగులను తొలగించాయి. ఖర్చులను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్న యూఎస్ బ్యాంకు తాజాగా దీని సరసన సిటీ బ్యాంక్ కూడా చేరింది. సిటీ గ్రూప్ గ్లోబల్ వైడ్ తమ కార్యకలాపాలను విస్తరించడంలో భాగంగా ఉద్యోగ కోతలు విధిస్తోంది. ఖర్చులను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్న యూఎస్ బ్యాంకు వేలాది మంది ఉద్యోగులను తీసేస్తోంది. దూసుకొస్తున్న ఆర్థిక మాంద్య భయాలతో చైనాలో దాదాపు 3,500 టెక్నాలజీ ఉద్యోగాలను తగ్గించాలని యోచిస్తున్నట్లు గురువారం తెలిపింది.షాంఘై, డాలియన్‌లోని చైనా సిటీ సొల్యూషన్ ఈ ఉద్యోగాల కోతలు షాంఘై, డాలియన్‌లోని చైనా సిటీ సొల్యూషన్ సెంటర్లలో ఉండనున్నాయి. ఈ సంవత్సరం నాల్గవ త్రైమాసికం ప్రారంభం నాటికి ఈ కోతలు పూర్తవుతాయని సిటీ బ్యాంక్ తెలిపింది. ఈ లేఆఫ్స్ ఎక్కువగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్ యూనిట్‌లో జరిగాయి. ఈ యూనిట్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ అభివృద్ధి, దాని నిర్వహణ సేవలను అందిస్తుంది.

# రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు గాయాలు




కొండపాకమండలం దుద్దెడ గ్రామ శివారులో ని పోలీస్ కమిషన రేట్ కార్యాలయం ఎదుట గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్ళిన పోలీస్ కానిస్టేబుల్ ను గుర్తు తెలియని కారు వెనక నుంచి ఢీకొట్టి తీవ్రంగా గాయపరిచింది.కోహెడ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వేణుగురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి వచ్చి తిరిగి సిద్దిపేటకు వెళ్లున్న క్రమంలో కమిషనర్ ఆఫీస్ బయటకు రాగానే తన వెనుకాలే వచ్చిన కారు వెనక నుంచి బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో కానిస్టేబుల్ రోడ్డు పై పడిపోయాడు.

# ఆర్‌సీబీ పెను విషాదం పై సంతాపం వ్యక్తం చేసిన సచిన్

బుధవారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం సమీపంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్‌సీబీ ఐపీఎల్ గెలిచిన ఆనందంలో వేలాది మంది అభిమానులు ఓపెన్ బస్ ర్యాలీకి హాజరయ్యారు. అయితే ఈ వేడుక విషాదంగా మారింది.వేడుకల ఉత్సాహం కాస్తా విషాదంలోకి మారింది. జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, కనీసం 47 మంది గాయపడ్డారు. ఈ సంఘటనతో అభిమానుల హర్షం కన్నీళ్లలోకి మారిపోయింది.ఓపెన్ బస్ పరేడ్‌కు ముందుగా ప్రణాళిక వేసారు. అయితే దాదాపు రెండు లక్షల మంది ఒక్కసారిగా తరలిరావడంతో పరిస్థితి. పోలీసులు కంట్రోల్ చేయలేకపోయారు. ఆవిరేని జనం పొడవునా దౌర్భాగ్యాన్ని తెచ్చింది.చిన్నారితో పాటు పలువురు ఆసుపత్రిలో చికిత్స ఈ ప్రమాదంలో ఓ చిన్న బాలుడు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. గాయపడినవారిని నగరంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్సలో ఉన్నవారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. సచిన్,విరాట్‌స్పందన: కోసందేశాలు ఈ విషాద ఘటనపై క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ స్పందించారు.ఈ ఘటన హృదయాన్ని కలచివేస్తోంది. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి" అని తెలిపారు. విరాట్ కోహ్లీ కూడా తీవ్రంగా కుంగిపోయినట్లు పేర్కొన్నారు."మాటలు రావడం లేదు.. అంతగా బాధ కలిగింది" అంటూ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నారు.ఆర్‌సీబీ



ప్రాంచైజీప్రకటనఈ ఘటనపై ఆర్‌సీబీ కూడా స్పందించింది.ప్రతి ఒక్కరి భద్రత మాకు అత్యంత ప్రాధాన్యం. ఈ విషాదకర సంఘటన బాధాకరం. మృతుల కుటుంబాలకు మా సానుభూతి తెలియజేస్తున్నాం" అని పేర్కొంది.ఆర్‌సీబీ అభిమానులకు ఈ టైటిల్ చాలా ప్రత్యేకం. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన విజయానికి జరుపుకున్న వేడుక ఇలా విషాదంగా ముగియడం అందరినీ కలచివేసింది.బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియం వద్ద జూన్ 4, 2025 న జరిగిన విషాదకరమైన ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ తొలిటైటిల్‌ను గెలిచిన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషాదం పై భారత క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, హర్భజన్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్, అనిల్ కుంబ్లే తదితరులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. హర్భజన్ సింగ్ కూడా ఈ ఘటనపై స్పందిస్తూ, "చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన ఘటనలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఇది క్రికెట్ ప్రపంచానికి తీవ్ర దుఃఖాన్ని తెచ్చింది. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి." అని తెలిపారు. ఈ ఘటనపై కూడా స్పందిస్తూ, "ఈ విషాదకరమైన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి. ఈ సంఘటన క్రికెట్ ప్రపంచానికి మిగిల్చిన ముద్ర చాలా బాధాకరమైనది." అని పేర్కొంది. ఈ సంఘటన క్రికెట్ ప్రపంచాన్ని శోకంలో ముంచెత్తింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలు వర్గాలు కోరుతున్నాయి.

# 12 దేశాలపై అమెరికా ట్రావెల్ బ్యాన్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశ భద్రత, ఉగ్రవాద ముప్పు నుంచి ప్రజలను కాపాడేందుకు అనే



పేరుతో 12 దేశాలపై సంపూర్ణ ట్రావెల్ బ్యాన్ విధించారు. ఈ ట్రావెల్ బ్యాన్ జాబితాలో అఫ్గానిస్థాన్, మయన్మార్, చాడ్, కాంగో, ఈక్వటోరియల్ గినియా, ఎరిట్రియా, హైతీ, ఇరాన్, లిబియా, సోమాలియా, సూడాన్, యెమెన్ దేశాలు ఉన్నాయి. ఈ దేశాల పౌరులు అమెరికాలో ప్రవేశించడానికి అనుమతి లేకుండా చేయాలని నిర్ణయించారు.దేశాలపై పాక్షికంగా ఆంక్షలుఅలాగే మరికొన్ని దేశాలపై పాక్షికంగా ఆంక్షలు విధించారు. బురుండి, క్యూబా, లావోస్, సియెర్రా లియోన్, టోగో, తుర్కమెనిస్థాన్, వెనెజువెలా దేశాల పౌరులపై కొన్ని రకాల వీసాలపై మాత్రమే నియంత్రణలు విధించనున్నారు. ముఖ్యంగా వీసాల మంజూరు ప్రక్రియపై నియంత్రణలు, విజిట్ మరియు వర్క్ వీసాలకు ఆంక్షలు ఉండే అవకాశం ఉంది. అమెరికాలో శరణార్థుల పేరుతో ప్రవేశిస్తున్న వారిలో భద్రతా ముప్పు ఉన్నవారిని నియంత్రించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్టు అధికారికంగా వెల్లడించారు.ట్రావెల్ బ్యాన్‌పై ప్రపంచవ్యాప్తంగా చర్చఈ ట్రావెల్ బ్యాన్‌పై ప్రపంచవ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది. మానవ హక్కుల సంస్థలు, కొన్ని దేశాలు అమెరికా చర్యను విమర్శిస్తున్నప్పటికీ, ట్రంప్ పరిపాలన మాత్రం దేశ భద్రతే తమకు ముఖ్యం అని చెబుతోంది. అమెరికాలో వలసదారులపై ఇప్పటికే కఠినమైన విధానాలు అమలవుతున్న నేపథ్యంలోఈ ట్రావెల్ బ్యాన్ మరింత తీవ్రతరంగా మారింది. అయితే ఇది అంతర్జాతీయ సంబంధాలపై ఎంత మేర ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

# తప్పుడు ప్రచారాలు చేయొద్దని కోరిన షర్మిష తండ్రి





కోల్‌కతా పోలీసుల ఆరోపణలను లా విద్యార్థిని షర్మిష పనోలి తండ్రి పృథ్వీరాజ్ పనోలి ఘాటుగా ఖండించారు. తాము పరారీలో లేమని, పోలీసుల ప్రధాన కార్యాలయం లాల్‌బజార్‌లోనే ఉన్నామని స్పష్టం చేశారు. ఇందుకు ఆధారంగా విజిటర్ స్లిప్పులను మీడియాకు చూపించారు. షర్మిష ను గురుగ్రామ్‌లో అరెస్టు చేసిన అనంతరం కోల్‌కతా పోలీసులు ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ కేసులో చట్టపరమైన ప్రక్రియను అనుసరించామని, నిందితురాలికి పలుమార్లు బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35 కింద నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నించామని, కానీ ఆమె ప్రతిసారీ పరారీలో ఉన్నట్టు తేలిందని తెలిపారు. నిందితురాలు తన కుటుంబంతో సహా పరారీలో ఉండటంతో నోటీసులు అందించడం సాధ్యం కాలేదని, తదనంతరం కోర్టు నుంచి అరెస్ట్ వారెంట్ పొంది,చట్టప్రకారం గురుగ్రామ్‌లో పగటిపూట ఆమెను అరెస్టు చేశామని పోలీసులు వివరించారు.హెడ్‌క్వార్టర్స్ లాల్‌బజార్ షర్మిష తండ్రి పృథ్వీరాజ్ పోలీసుల వాదన పూర్తిగా అవాస్తవమని, తప్పుడు సమాచారంతో కూడుకున్నదని ఆరోపించారు. పోలీసుల ఆరోపణలను ఖండిస్తూ, మే 15న కోల్‌కతా పోలీసు హెడ్‌క్వార్టర్స్ లాల్‌బజార్ జారీచేసిన రెండు విజిటర్ స్లిప్పులను ఆయన ప్రదర్శించారు. ఆ స్లిప్పులలో తన కుమార్తె షర్మిష పేరు, తన పేరుతో పాటు ఫోటోలు కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. గార్డెన్‌రీచ్ పోలీస్ స్టేషన్‌లో షర్మిష పై మే 15న ఎఫ్ఐఆర్ నమోదు కాగా, మే 17న అరెస్ట్ వారెంట్ జారీ కావడం గమనార్హం.కాగా,షర్మిష మే 7న ఏదో పోస్ట్ చేసి, మే 8న డిలీట్ చేసింది. మే 15న ఉదయం సుమారు 10:30 గంటలకు నేను, షర్మిష లాల్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో ఉన్నాం. మే 17న ఆనందపురం పోలీస్ స్టేషన్‌కు వెళ్తే సీనియర్ అధికారి సెలవులో ఉన్నారని చెప్పారు. మే 18న రోజంతా నాతో టచ్‌లో ఉన్న హెడ్‌క్వార్టర్స్ పోలీస్ అధికారికి, ఆనందపురం పోలీస్ స్టేషన్‌కు మెసేజ్‌లు పంపుతూనే ఉన్నాను" అని పృథ్వీరాజ్ వివరించారు. మే 17న వారెంట్ జారీ అయినప్పుడు కూడా తాను పోలీసులతోనే ఉన్నానని చెప్పారు. పోలీసులు మా ఫ్లాట్‌కు రాలేదు. మా సొసైటీ సెక్యూరిటీ గార్డులను అడగవచ్చు. అక్కడ ఎంట్రీ ఉంటే తెలిసిపోతుంది కదా" అని అన్నారు. నోటీసులు పంపాలనుకుంటే వాట్సాప్ లేదా మెయిల్ ద్వారా పంపవచ్చని, తనకు అలాంటి నోటీసులేవీ అందలేదని ఆయన స్పష్టం చేశారు.ఏడెనిమిది మంది వ్యక్తులు, తమ ఫ్లాట్‌కు తిరిగి వస్తున్నప్పుడు, తమ టవర్ చుట్టూ అనుమానాస్పదంగా తిరుగుతుండటం గమనించానని, దాంతో భయపడి తాను, షర్మిష గురుగ్రామ్‌కు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకున్నామని పృథ్వీరాజ్ తెలిపారు.ఇక్కడ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, ఆన్‌లైన్‌లో బెదిరింపులు పెరగడంతో మేం భయపడ్డాం. నా కుమార్తెకు కాల్స్, మెసేజ్‌లు వస్తున్నాయి. మేము గురుగ్రామ్ చేరేసరికి తెల్లవారుజామున మూడు గంటలైంది. ఎయిర్‌పోర్ట్ పక్కనే ఒక హోటల్ బుక్ చేసుకుని మే 20 నుంచి 30 వరకు నగరంలోనే ఉన్నాం" అని ఆయన వివరించారు. గురుగ్రామ్ నుంచి కూడా తాము కోల్‌కతా పోలీసు అధికారులతో టచ్‌లోనే ఉన్నామని, మే 22 నుంచి 29 మధ్య షర్మిష అక్కడ ఒక ఇంటర్న్‌షిప్ కూడా చేసిందని ఆయన తెలిపారు.మేము మే 22న గురుగ్రామ్ వెళ్లాల్సి ఉండగా భయంతో మే 19నే వెళ్లిపోయాం. హఠాత్తుగా మే 30న పోలీసులు అక్కడికి వచ్చి, అరెస్ట్ వారెంట్ ఉందని, ఆమెను కోల్‌కతా తీసుకురావాలని చెప్పారు. కానీ మాకు ఏమీ చూపించలేదు. అరెస్టుకు గల కారణాలు కూడా మాతో పంచుకోలేదు" అని పృథ్వీరాజ్ ఆరోపించారు.

# విజయవంతమైన టైగర్ ప్రాజెక్టు

తెలంగాణ అటవీ సంరక్షణ చరిత్రలో ఓ కీలక మైలురాయిగా నిలిచింది కవ్వాల్ టైగర్ రిజర్వు పరిధిలోని ఆదివాసీ గ్రామాల తరలింపు. పెద్దపులుల (టైగర్ల) సంఖ్య పెంచే లక్ష్యంతో 2016లో ప్రారంభించిన ప్రాజెక్ట్ టైగర్ ఇప్పుడువిజయవంతమైంది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఆదివాసీలను అడవి నుంచి బయటకు పంపించడం తెలుగు రాష్ట్రాల్లో ఇదే తొలిసారి. ఇలా తరలించిన ఆదివాసీల జీవనోపాధికి వ్యవసాయ భూములను కేటాయిస్తూ వాటికి పట్టాలను సైతం రాష్ట్ర ప్రభుత్వం అందించింది. ఇలా ప్రయోగాత్మకంగా చేపట్టిన తరలింపు ప్రక్రియ విజయవంతం కావడంతో కవ్వాల్‌టైగర్ రిజర్వులోనే మరికొన్ని గ్రామాలతో పాటు అమ్రాబాద్‌టైగర్‌రిజర్వులోనిగ్రామాలతరలింపుపై అటవీశాఖ ప్రత్యేకంగా దృష్టి సారించింది. మైసంపేట, రాంపూర్‌సహా పలు గ్రామాలు కవ్వాల్‌టైగర్‌రిజర్వులోని ప్రధాన ప్రాంతంలో ఉన్నాయి.పునరావాసం కల్పించాలనిఅడవి మధ్యలో జనసంచారం ఉండటంతో పులులు స్థిరపడటం లేదు. ఈ కారణంతోనే గ్రామాలను తరలించి, అక్కడ గడ్డిభూములను అటవీశాఖ అభివృద్ధి చేస్తోంది. ఇక్కడ మరో విశేషం ఏంటంటే రెండు గ్రామాల ఆదివాసీలు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో పని అంతా సాఫీగా పూర్తి అయింది. ఇప్పుడు ఆ పెద్దపులుల స్థిర నివాసం కోసం మైసంపేటలో 50 హెక్టార్లు, రాంపూర్‌లో 20 హెక్టార్లలో గడ్డిభూములను అభివృద్ధి చేస్తున్నారు.అప్పటి నిర్మల్‌జిల్లా 2017లో కలెక్టర్‌నేతృత్వంలోని జిల్లా స్థాయి కమిటీ కవ్వాల్ టైగర్‌రిజర్వు కోర్‌ఏరియా నుంచి మైసంపేటలోని 105, రాంపూంలోని 37 ఇలా మొత్తం 142 కుటుంబాలకు పునరావాసం కల్పించాలని అనుకుంది. ఇందుకు 112 హెక్టార్ల అటవీ ప్రాంతాన్ని డీనోటిఫై చేసింది. తర్వాత పునరావాసంలో భాగంగా ఇళ్లు నిర్మించడమే కాకుండా కమ్యూనిటీ హాల్‌ఓవర్‌హెడ్ ట్యాంక్ రహదారులు, అంగన్‌వాడీ భవనం, తాగునీరు, విద్యుత్‌డ్రైనేజి తదితర మౌలిక సదుపాయాలు కల్పించారు.పెద్దపులుల సంరక్షణ కోసం



తీసుకున్న ఈ కీలక చర్యను జాతీయ పులుల సంరక్షణ సంస్థ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేశారు. ఈ ప్రక్రియలో ఆదివాసీలకు రెండు ప్రధాన ఎంపికలు ఇవ్వడం జరిగింది ఒకటి ఆర్థిక పరిహారం, మరొకటి భూ పరిహారం.వన్యప్రాణుల సంరక్షణ, బయో డైవర్సిటీ పరిరక్షణ కోసం ప్రజల సహకారంతో ప్రభుత్వం చేసిన ఈ తరలింపు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ఒకవైపు వన్యప్రాణులకు ఆవాసం కల్పిస్తూ, మరోవైపు ఆదివాసీ ప్రజలకు జీవితంలో నూతన ఆరంభం అందించడం ద్వారా సమతుల్య అభివృద్ధి లక్ష్యాన్ని తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసింది. ఇది దేశవ్యాప్తంగా అడవుల పరిరక్షణలో కొత్త దారిదీపకంగా నిలుస్తుంది.

## రేపు బ్యాంకులకు బక్రీద్ సెలవు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జూన్ 2025 నెల బ్యాంక్ హాలిడేస్‌షెడ్యూల్ ప్రకటించింది. అయితే జూన్‌లో వివిధ రాష్ట్రాలలో చాలా బ్యాంకులకు సెలవులు రానున్నాయి. అలాగే మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వ ఇంకా ప్రైవేట్ రంగ బ్యాంకులు రెండూ జూన్ 2025లో మొత్తంగా 12 రోజులు క్లోజ్ చేసి ఉంటాయని గమనించాలి. అయితే కొన్ని చోట్ల మాత్రం బ్యాంకులు వరుసగా మూడు రోజుల పాటు మూసివేయబడతాయి. అందులో జూన్ 6న ఈద్‌ఉల్‌అద్ధ్‌హా జూన్ 7న బక్రీ ఐడీ ఇంకా జూన్ 8 ఆదివారం కావడంతో బ్యాంకులు బంద్ చేసి ఉంటాయి. ఈద్‌ఉల్‌అద్ధ్‌హా (బక్రీద్) జూన్ 6న వస్తుంది. ఆర్‌బిఐ క్యాలెండర్ ప్రకారం, కొచ్చి ఇంకా తిరువనంతపురంలోని బ్యాంకులు మూసివేయబడతాయి. అలాగే జూన్ 7న రానున్న బక్రీ ఐడి కోసం చాలా రాష్ట్రాలలో మూసివేయబడతాయి. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ, మధ్యప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ మొదలైనవి. ఆ రాష్ట్రాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు రెండూ మూసివేయబడతాయి.

# శశిథరూర్ నాయకత్వంలో అమెరికా పయనం



ప్రస్తుతం అమెరికాలో పర్యటనలో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ ఆపరేషన్ సిందూర్ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో మూడో పక్షం జోక్యం చేసుకోలేదని ఆయన స్పష్టం చేశారు.ఆయన ప్రస్తుతం అఖిలపక్ష ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్థ్ గురించి రాహుల్ గాంధీ చేసిన నరేంద్ర మోదీ సరెండర్ వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నకు థరూర్ బదులిచ్చారు.రెండు దేశాల మధ్య శాంతి నెలకొల్పడంలో అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చేసిన వ్యాఖ్యల గురించి ప్రస్తావించగా థరూర్ ఆసక్తికరమైన వివరణ ఇచ్చారు.ఆపరేషన్ సిందూర్ ను ఆపడానికి భారత్‌ను ఎవరూ ఒప్పించాల్సిన అవసరం రాలేదు. మమ్మల్ని ఆపమని ఎవరూ చెప్పనక్కర్లేదు, ఎందుకంటే పాకిస్థాన్ ఆపిన మరుక్షణమే మేమూ ఆపడానికి సిద్ధంగా ఉన్నామని వారికే (పాకిస్థాన్‌కు) మేం చెప్పాం" అని ఆయన వివరించారు.మీడియాతో మాట్లాడుతూ,పాకిస్థాన్‌తో అమెరికా ఇలా చెప్పివుంటే బావుండేది, ఏంటంటే,భారత్ ఆగడానికి సిద్ధంగా ఉంది కాబట్టి మీరు కూడా ఆగడం మంచిద్ది అని చెప్పి ఉంటే అది వారి గొప్పతనం అవుతుందని థరూర్ అభిప్రాయపడ్డారు. వారు (అమెరికా) అదే చేసి ఉంటే, అది వారి వైపు నుంచి ఒక అద్భుతమైన చర్య అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, నిర్ణయాత్మక ప్రక్రియలో మాత్రం భారత్ స్వతంత్రంగానే వ్యవహరించిందని, బయటి శక్తుల ప్రమేయం లేదని థరూర్ తేల్చిచెప్పారు.

# అమెరికాలో బిలావల్ భుట్టో పర్యటనపై ఎంపీ తేజస్వీ సూర్య ఎద్దేవా

పాకిస్థాన్ నేత, మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో అమెరికాపర్యటనలో శాంతి గురించి మాట్లాడటంపై బీజేపీ యువజన విభాగం అధ్యక్షుడు, ఎంపీ తేజస్వీ సూర్య తీవ్రంగా స్పందించారు. బిలావల్ నోటి నుండి శాంతి వచనాలు వినస్తుంటే, దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగాఉందనిఆయనవ్యాఖ్యానించారు.తేజస్వీ సూర్య మాట్లాడుతూ..కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ నేతృత్వంలోని భారత అఖిలపక్ష



బృందం ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా వాషింగ్టన్ డీసీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తేజస్వీ సూర్య మాట్లాడుతూ, "భుట్టో తనను తాను శాంతి ప్రతినిధిగాఅభివర్ణించుకుంటున్నారు.అంతేకాకుండా,శాంతిగురించి మాట్లాడుతున్నారు. ఇది చూడటానికి దెయ్యాలు వేదాలు చదివినట్లుగా ఉంది" అని ఎద్దేవా చేశారు.చౌకబారు ఆయుధాలతో పాకిస్థాన్ కాలంపాకిస్థాన్ నకిలీ హీరోలను తయారు చేయడానికి ప్రయత్నిస్తోందని, యుద్ధంలో విఫలమైన వారికి ఫీల్డ్ మార్షల్స్‌గా పదోన్నతులు ఇస్తోందని ఆయన ఆరోపించారు."వారికి అసలైన హీరోలు ఎలా ఉంటారో తెలియదు. చైనాకు చెందిన చౌకబారు ఆయుధాలతో పాకిస్థాన్ కాలం గడుపుతోంది. కాబట్టి, మా దేశంలోని అత్యాధునిక ఆయుధ సంపత్తిని, మా బలగాలను, మా బలమైన ప్రజాస్వామ్య నాయకత్వాన్ని వారు జీర్ణించుకోవడం కష్టమే" అని తేజస్వీ సూర్య అన్నారు.బిలావల్ భుట్టో ఏమన్నారంటే..ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన భారత అఖిలపక్షం తరహాలోనే పాకిస్థాన్ కూడా తన మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో సారథ్యంలో ఓ ఎంపీల బృందాన్ని అమెరికాకు పంపింది. ఈ పర్యటనలో భాగంగా న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో బిలావల్ భుట్టో ప్రసంగించారు. భారత్, పాకిస్థాన్‌లకు చెందిన నిఘా సంస్థలు పరస్పరం సహకరించుకుంటే ఉగ్రవాద ముప్పు గణనీయంగాతగ్గుతుందనిఆయనఅభిప్రాయపడ్డారు. అణ్వస్త్ర దేశాలైన భారత్‌పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా యుద్ధం మళ్లీ తలెత్తే అవకాశాలు పెరిగాయే తప్ప తగ్గలేదని ఆయన అన్నారు.సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ద్వారా భారత్ నదీ జలాలను ఒక ఆయుధంగా ఉపయోగిస్తోందని బిలావల్ ఆరోపించారు.

# ముర్షిదాబాద్ సరిహద్దులో బీఎస్ఎఫ్ జవాన్ బంధీ


పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో భారత్‌బంగ్లాదేశ్ అంతర్జాతీయ సరిహద్దు వద్ద దారుణ ఘటన చోటుచేసుకుంది. బంగ్లాదేశ్‌కు చెందిన కొందరు దుండగులు భారత సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) జవాన్‌ను అపహరించి, కొన్ని గంటల పాటు బందీగా ఉంచుకున్నారు. బీఎస్ఎఫ్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, బంగ్లాదేశ్ సరిహద్దు భద్రతా దళంతో చర్చలు జరపడంతో ఆ జవాన్ సురక్షితంగా విడుదలయ్యాడు. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లా పరిధిలో ఈ ఘటన జరిగింది. నుర్పుర్ జిల్లాలోని సుతిర బీఎస్ఎఫ్ క్యాంప్ సమీపంలోని చాందినీచౌక్ వద్ద ఈ తెల్లవారుజామున ఈ అపహరణ యత్నం చోటుచేసుకుంది. కథాలియా అనే గ్రామం వద్ద బంగ్లాదేశ్ వైపు నుంచి కొందరు వ్యక్తులు అక్రమంగా భారత భూభాగంలోకి చొరబడేందుకు ప్రయత్నిస్తుండగా విధుల్లో ఉన్న బీఎస్ఎఫ్ జవాన్ వారిని గమనించి అడ్డుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో రెచ్చిపోయిన దుండగులు జవాన్‌పై దాడి చేసి, బలవంతంగా తమతో పాటు బంగ్లాదేశ్ భూభాగంలోకి తీసుకెళ్లారు. దుండగులు బంగ్లాదేశ్‌లోని చపాయ్ నవాబ్‌గంజ్ ప్రాంతానికి చెందిన వారని బీఎస్ఎఫ్ వర్గాలు భావిస్తున్నాయి.వేగంగా స్పందించిన అధికార యంత్రాంగంతమ జవాన్ అపహరణకు గురైనట్టు తెలియగానే బీఎస్ఎఫ్ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు."మా జవాన్‌ను బంగ్లాదేశ్ జాతీయులు కిడ్నాప్ చేసి కొన్ని గంటల పాటు నిర్బంధించారు. ఈ విషయాన్ని వెంటనే బోర్డర్ గార్డ్స్ బంగ్లాదేశ్ (బీజీబీ) అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారి సత్వర జోక్యంతో కొన్ని గంటల్లోనే మా జవాన్‌ను విడిచిపెట్టారు. ప్రస్తుతం అతను క్షేమంగా ఉన్నాడు" అని సౌత్ బెంగాల్ ఫ్రంటియర్ బీఎస్ఎఫ్ ప్రతినిధి ఒకరు మీడియాకు వెల్లడించారు. బీఎస్ఎఫ్ జవాన్‌ను అరటి చెట్టుకు కట్టేసి ఉన్నట్లుగా చెబుతున్న ధ్రువీకరించని వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఈ కిడ్నాప్ ఘటనపై బీఎస్ఎఫ్ ఉన్నతస్థాయి దర్యాప్తుకు ఆదేశించింది. అదే సమయంలో సరిహద్దు భద్రతా ఏర్పాట్లు, తమ సెక్యూరిటీ ప్రొటోకాల్స్‌లో ఏవైనా లోపాలున్నాయా అనే కోణంలో కూడా బీఎస్ఎఫ్ అధికారులు సమీక్ష జరుపుతున్నారు. ముర్షిదాబాద్ సరిహద్దు ప్రాంతంలో బంగ్లాదేశ్ నుంచి అక్రమ చొరబాట్లు చాలాకాలంగా తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. గత ఏప్రిల్ నెలలో ఈ ప్రాంతంలో జరిగిన కొన్ని అల్లర్ల వెనుక కూడా ఈ చొరబాటుదారుల హస్తం ఉందని అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ సమయంలో దాడులకు పాల్పడిన వారిని తామెప్పుడూ చూడలేదని స్థానిక శాసనసభ్యుడే స్వయంగా చెప్పడం గమనార్హం.అల్లర్లు జరిగిన ప్రాంతం సరిహద్దుకు చాలా దగ్గరగా ఉంది. కాబట్టి, ఇక్కడి అస్థిర పరిస్థితుల దృష్ట్యా దీనిని జాతీయ భద్రతకు సంబంధించిన అంశంగానే పరిగణిస్తున్నాం. బయటి వ్యక్తులు ఈ ప్రాంతంలోకి ప్రవేశించారనడంలో ఎటువంటి సందేహం లేదు. వారు ఇతర జిల్లాల నుంచి గానీ, పొరుగు దేశం నుంచి గానీ వచ్చి ఉండొచ్చు. ఈ అంశంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. త్వరలోనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి" అని అప్పట్లో ఒక సీనియర్ పోలీసు అధికారి వ్యాఖ్యానించారు. తాజా ఘటనతో సరిహద్దు భద్రతపై మరోసారి చర్చ మొదలైంది. ఈ ఘటన భారత సరిహద్దుల్లో బలమైన భద్రతా ఏర్పాట్ల అవసరాన్ని మరోసారి నొక్కిచెప్పింది. జవాన్ల ప్రాణాలు ప్రమాదంలో పడకుండా ఉండేందుకు రాజకీయ, భద్రతా వ్యవస్థలు ఉంది.

# జాతిపితగా ముజిబుర్ పేరును తొలగించిన బంగ్లా

బంగ్లాదేశ్‌లోని మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశ జాతిపితగా బంగబంధు షేక్ ముజిబుర్‌రెహమాన్ పేరును తొలగించింది. ఈ మేరకు ఆ దేశ లా అండ్ జస్టిస్ పార్లమెంటరీ సంబంధాల మంత్రిత్వ శాఖ మంగళవారం రాత్రి ఆర్డినెన్స్ జారీచేసింది. స్వాతంత్ర్య సమరయోధుడు.. పదానికి కొత్త నిర్వచనం ఇస్తూ, ఓ చట్టాన్ని యూనస్ ప్రభుత్వం సవరించిందని, జాతిపిత అన్న బిరుదును షేక్ ముజిబుర్ రెహమాన్‌కు తొలగించినట్టు ఢాకా ట్రిబ్యూన్ వార్తా కథనం పేర్కొన్నది.యూనస్ ప్రభుత్వం ఈ చర్యను చేపట్టిందిమాజీ ప్రధాని షేక్ హసీనా తండ్రి ముజిబుర్ రెహమాన్ చిత్రపటాన్ని కరెన్సీ నోట్ల నుంచి తొలగించిన కొద్ది రోజుల్లోనే యూనస్ ప్రభుత్వం ఈ చర్యను చేపట్టింది.బంగ్లాదేశ్ విముక్తి యుద్ధానికి యూనస్ ప్రభుత్వం కొత్త నిర్వచనం తీసుకొచ్చింది. బంగబంధు స్వాతంత్ర్య పిలుపు మేరకు యుద్ధం జరిగిందని, బంగ్లాదేశ్ విమోచనం పొందిందని ఇంతకుముందున్న చట్టం పేర్కొన్నద్ధి అని అంటూద డెయిలీ స్టార్ న్యూస్ పేపర్ పేర్కొన్నది.కరెన్సీ నోట్లపై ముజిబుర్ రెహ్మాన్ చిత్ర తొలగింపుబంగ్లాదేశ్ బ్యాంక్, తాత్కాలిక ప్రభుత్వ ఆదేశాల మేరకు, 20, 100, 500, మరియు 1000 టాకాల నోట్లపై షేక్ ముజిబుర్ రెహ్మాన్ చిత్రాన్ని తొలగించింది. ఈ నోట్లపై మతపరమైననిర్మాణాలు,బెంగాలీసంప్రదాయాలు ,మరియు జులై తిరుగుబాటును ప్రతిబింబించే గ్రాఫిటీలు ముద్రించబడ్డాయి. మహమ్మద్ యూనస్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, 2024 ఆగస్టులో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా నియమితులయ్యారు. ఆయన పేదరిక నిర్మూలన కోసం మైక్రోఫైనాన్స్ ద్వారా సేవలందించారు. తాత్కాలిక ప్రభుత్వం అవామీ లీగ్ పార్టీకి చెందిన నాయకుల ఆస్తులపై దాడులను నిరోధించేందుకు చర్యలు తీసుకుంటోంది.

# ప్రకృతిని కాపాడుకుందాం అదే మన ఆశయం కావాలి

ప్రపంచ పర్యావరణ దినోత్సవం అంటే ప్రకృతి పరిరక్షణ కోసం చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించడానికి ఒక రోజును ప్రత్యేకంగా నిర్దేశించి ప్రపంచ దేశాలన్ని ఒక్క చోట చేరుతాయి. ఈ సందర్భంగా ప్రకృతికి హాని చేసే చర్యల గురించి, వాటి కారణంగా జరుగుతున్న నష్ట నివారణ చర్యలు గురించి చర్చలు జరుపుతారు. ప్రతి ఏడాది జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటాం.మానవునికి ప్రకృతికి అవినాభావ సంబంధముంది. స్వార్థం కోసం ప్రకృతి నాశనంప్రకృతికి మానవుడికి అవినాభావ సంబంధముంది. అది ఎంత దగ్గర సంబంధమంటే మనిషి ప్రకృతిలో పుడతాడు. ప్రకృతిలో ఆడుతూ పాడుతూ పెరుగుతాడు. ప్రకృతిని ఉపయోగించుకుంటూ ఎదుగుతాడు. చివరకు తన స్వార్థం కోసం ప్రకృతిని నాశనం చేయడానికి కూడా సిద్ధపడతాడు. ఈ వినాశానికి అడ్డుకట్ట వేయడానికే ప్రపంచ దేశాలు ఒక వేదిక మీదకు వచ్చి ఒక్కో సంవత్సరం ఒక్కో దేశంలో మానవ వినాశనానికి గురైన పర్యావరణాన్ని కాపాడడానికి చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేకించి ఒక రోజు ఏర్పాటు చేస్తే మంచిదన్న ఉద్దేశ్యంతో జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకోవాలని ప్రపంచ దేశాలు నిర్ణయించాయి. తగు చర్యలు జాగ్రత్తలు చేపట్టాలితొలిసారిగా 1972 లో ఐక్యరాజ్య సమితి నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ సదస్సు లో వాతావరణ మార్పులను గమనిస్తూ తగు చర్యలు చేపట్టాల్సిన అవసరముందని గుర్తించారు. స్వీడన్ వేదికగా జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినంగా జరపాలని తొలిసారి ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. 1973 నుంచి జూన్ 5న ప్రతియేటా ప్రపంచ పర్యావరణ దినం ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నాం. ఐరాస ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రాం ఏటా ఏదో ఒక అంశంతో పర్యావరణంపై ప్రజల్లో అవగాహన పెంచేప్రయత్నాలుచేస్తూవస్తోంది.మనస్ఫూర్తిగా ప్రేమిస్తే పర్యావరణానికి హాని ఉండదుప్రతి సంవత్సరం జూన్ 5 రాగానేప్రపంచం మొత్తం పర్యావరణంగురించిమాట్లాడుకుంటుంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం అనగానే ప్రకృతి ప్రేమికులకు



మనసులో ఏదో తెలియని ఆనందం కలుగుతుంది. నిత్యం ప్రకృతితో మమేకమై ఉండే ప్రతి ఒక్కరికీ ఈ రోజు పండుగలానే ఉంటుంది. ఒక్కసారిగా బాల్య స్మృతులు గుర్తుకు వస్తాయి. చిన్నప్పుడు స్కూల్లో మొక్కలు నాటడం, ప్రతిరోజూ నాటిన మొక్కలకు నీళ్లు పోయడం, తిరిగి స్కూల్ విడిచి పెట్టి వెళ్లే సమయంలో మొక్కలను విడిచి పెట్టలేక బాధ పడటం ఇవన్నీ మర్చిపోలేని మధుర స్మృతులు. అలాంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొని, ఓ మంచి పని చేసిన ఫీల్ పొందుతాం. ఆ ఫీల్ మనలో ఎప్పటికీ ఉంటుంది.జూన్ 5 పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు ఈ రోజు ప్రాధాన్యాన్ని ఉపాధ్యాయులు వివరిస్తారు. విద్యార్థులచేత మొక్కలు నటించడం, ప్లాస్టిక్ రహిత సమాజ ఆవశ్యకతను వివరించడం చేస్తారు.తీర్మానాలు చేసి చేతులు దులుపుకుంటున్నాయి ప్రతి సంవత్సరం పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాలు సమావేశాలు చర్చలు జరిపి, తీర్మానాలు చేసి చేతులు దులుపుకుంటున్నాయి. ఆ తీర్మానాలు ఆచారంలో పెట్టడంలో అందరూ విఫలం అవుతున్నారు.భూమికి అత్యంత హాని చేస్తుంది మానవుడే!ప్రపంచ దేశాల ప్రభుత్వాలు రక రకాల కాలుష్యాలను సముద్రంలోకి పంపిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య ఉండనే ఉంది. ఇటీవల కొన్ని సంస్థలు జరిపిన సర్వే ప్రకారం చివరకు ఎవరెస్టు శిఖరం కూడా ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. పర్వతారోహకులు ఆహారపదార్థాలు ఉంచిన ప్లాస్టిక్ కంటైనర్లు తమతో తీసుకెళ్లి అక్కడే వదిలేసి రావడంతో ఈ అనర్థం జరుగుతోంది. మట్టి అన్నదే కనుమరుగై పోయింది నా నాటికి పెరుగుతున్న జనాభా కారణంగా పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా సిమెంట్ రోడ్లు, తారు రోడ్లతో మట్టి అన్నదే కనుమరుగై పోయింది. భూమిలోకి వర్షపు నీరు ఇంకే అవకాశమే లేకుండా పోయింది. పెరిగిన జనాభాకు అనుగుణంగా ఇళ్లు నిర్మించడం కోసం చెట్లన్నీ నరికేస్తున్నారు.

వార్త

నీ వెనుక ఏముంది..ముందేముంది..
అనేది నీకనవసరం నీలో ఏముంది అనేది ముఖ్యం.

- స్వామి వివేకానంద

# సంక్రాంతికి సిద్ధమవుతున్న స్టార్ హీరోల సినిమాలు



ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ తెలుగు సినీ ఇండస్ట్రీకి ఒక బిగ్ సెలబ్రేషన్‌లా మారిపోతుంది. పండుగ కానుకగా ప్రేక్షకులు పెద్ద ఎత్తున థియేటర్లకు వెల్లడంతో నిర్మాతలు కూడా ఈ సీజన్‌ను టార్గెట్ చేస్తారు. ముఖ్యంగా పెద్ద హీరోల సినిమాలు సంక్రాంతికి విడుదలైతే, అవి భారీ ఓపెనింగ్స్ సాధించడంలో స్పెషల్‌గా నిలుస్తాయి. ఇప్పటికే 2026 సంక్రాంతి బరిలో మూడు పెద్ద సినిమాలు ఖరారు కావడంతో ఇండస్ట్రీలో ఉత్సాహం నెలకొంది.

**మెగా స్టార్ చిరంజీవి** – అనిల్ రావిపూడి కలయిక: భారీ ప్రాజెక్ట్ మెగా 157సంక్రాంతి బరిలో ముందుగా నిలిచిన చిత్రం మెగాస్టార్ చిరంజీవి, ఎనర్జిటిక్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న మెగా 157. ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచి భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ పతాకాలపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కాగా, ఈ మూవీ షూటింగ్‌ను ఈ ఏడాదిలోనే పూర్తి చేసి, 2026 సంక్రాంతికి సినిమాను విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు.



**మాస్ మహారాజా రవితేజ ´అనార్కల్లి:** వినూత్న టైటిల్‌తో భారీ ప్రాజెక్ట్‌కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఆయన చేస్తున్న 76వ సినిమా ప్రస్తుతం´అనార్కల్లి అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతోంది. ఈ చిత్రాన్ని శ్రీలిజు సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర యూనిట్ లక్ష్యంగా పెట్టుకుంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గురువారం ఈ సినిమా పుజా కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది.రవితేజ 76 ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు ప్రస్తుతం అనార్కలి అనే వర్కింగ్ టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. రవితేజ మార్క్ మాస్ ఎంటర్‌టైనర్ అంశాలతో పాటు, ఈ టైటిల్ కాస్త భిన్నంగా ఉండటంతో సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి. రవితేజ తనదైన ఎనర్జిటిక్ నటనతో ఆకట్టుకుంటూనే, ఈ చిత్రంతో ఒక కొత్తదనంతో కూడిన కథను ప్రేక్షకులకు అందించనున్నారని తెలుస్తోంది.




**నవీన్ పొలిశెట్టి**–వినోదానికి రాచబట్టిన అనగనగా ఒక రాజుయువ కథానాయకుడు నవీన్ పొలిశెట్టి తన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను ఎంతగా అలరిస్తాడో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సంక్రాంతి బరిలో ఉన్న రెండో సినిమా నవీన్ పొలిశెట్టి అనగనగా ఒక రాజు. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో నవీన్ పొలిశెట్టి సరసన మీనాక్షిచౌదరి కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఇటీవలే మూవీని సంక్రాంతి కానుకగా జనవరి 14 విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. మారి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి మిక్కీ జె.మేయర్ సంగీతం అందించారు. దీనిని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకంపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మించారు. త్రిముఖ పోటీ – బాక్సాఫీస్ వద్ద గట్టి ఢీ ఈ మూడు సినిమాలు – మెగా, మాస్, హాస్యంతో కూడిన చిత్రాలు – సంక్రాంతి 2026న ప్రేక్షకుల ముందుకు రాబోతుండటంతో బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ అనివార్యం. దీంతో ఈసారి త్రిముఖ పోటీ ఉండనుంది. ఇంకా ఆరు నెలల సమయంలో ఉండడంతో మరిన్ని చిత్రాలు సంక్రాంతి బెర్త్ కోసం పోటీ పడే అవకాశం ఉంది. గతేడాది కూడా ఇలాగే మూడు సినిమాలు (గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్, సంక్రాంతికి వస్తున్నాం) ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే.



# ఘనంగా కుల్‌దీప్ యాదవ్ నిశ్చితార్థం

## భారత స్టార్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నాడు

## తన చిన్ననాటి స్నేహితురాలైన వంశిక



భారత స్టార్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నాడు. తన చిన్ననాటి స్నేహితురాలైన వంశికను పెళ్లి చేసుకోవడానికి సిద్ధమవుతున్నాడు. ఈ నేపథ్యంలో వీరి నిశ్చితార్థ వేడుక బుధవారం లక్నోలో అత్యంత వైభవంగా జరిగింది. కొద్దిమంది సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో కుల్దీప్, వంశిక ఉంగరాలు మార్చుకున్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కుల్దీప్, వంశికల నిశ్చితార్థ వేడుకకు భారత యువ క్రికెటర్ రింకూ సింగ్‌తదితరులు హాజరైనట్లు సమాచారం. ఇక వీరి వివాహం త్వరలోనే జరగనున్నట్లు తెలుస్తోంది. కుల్‌దీప్ యాదవ్, వంశిక చిన్ననాటి స్నేహితులు. స్నేహం కాస్తా ప్రేమగా మారడంతో ఇరువురి కుటుంబసభ్యుల అంగీకారంతో వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. దీంతో వీరి నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. త్వరలోనే వీరి వివాహం కూడా జరగనుంది. వంశిక ప్రస్తుతం ఎల్ఐసీ లో పనిచేస్తున్నట్లు తెలిసింది. వీరి ఎంగేజ్మెంట్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. మరోవైపు త్వరలో ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదు టెస్టుల సిరీస్‌కు కుల్‌దీప్ ఎంపికైన విషయం తెలిసిందే.

# థగ్ లైఫ్ మూవీ రివ్యూ


మణిరత్నం, కమల్ హాసన్ కాంబినేషన్ అంటేనే ఒక అంచనా ఉంటుంది. గతంలో వీరిద్దరూ కలసి తీసిన´నాయకుడు (1987) ఎంత క్లాసిక్‌గా నిలిచిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దాదాపు 38 ఏళ్ల తర్వాత మళ్లీ ఈ మాస్టర్ల కలయికలో వచ్చిన చిత్రర థగ్‌లైఫ్ ఈ సినిమా




విడుదలకు ముందు నుంచే ప్రేక్షకుల్లో భారీ స్థాయిలోఅంచనాలునెలకొన్నాయి.మరిఇలాంటి కథతో మణిరత్నం ఎలాంటి మ్యాజిక్ చేసారా,మళ్లీ తన సత్తాను చాటుకున్నారా, లేదా అన్నది చూద్దాం. నేడు థియేటర్లోకి వచ్చినసినిమాఎలాఉందోరివ్యూలోతెలుసుకుందాం.కథఏంటంటేకథప్రారంభంలోరంగరాయశక్తివేల్(కమల్‌హాసన్) ఢిల్లీలో పేరుమోసిన గ్యాంగ్‌స్టర్. ఓ కాల్పుల్లో అమర్(శింబు) తండ్రి మరణానికి పరోక్షంగా కారకుడవుతాడు రంగరాయ శక్తివేల్. అంతేకాదు, పసివాడైన అమర్‌ని అడ్డు పెట్టుకొనే ఆ కాల్పుల నుంచి బయట పడతాడు. తాము అమర్‌కి చేసిన అపకారం, అమర్ వల్ల తనకు జరిగిన ఉపకారం, జాలి, పాపభీతి ఇవన్నీ పనిచేయడంతో అమర్‌ని తీసుకెళ్లి కన్నబిడ్డలాతానేపెంచుతాడు. తప్పిపోయిన తన చెల్లిని వెతికి తీసుకొస్తానని మాట కూడా అమర్‌కి ఇస్తాడు. అలాగే కొనేళ్ల గడిచిపోతాయి. అమర్ పెద్దవాడవుతాడు. తాను కూడా రంగరాయ శక్తివేల గ్యాంగ్‌లో ఒకడిగా అవతరిస్తాడు. తన వారసుడు అమరేనంటూ రంగరాయ శక్తివేల్ ప్రకటించడంతో గ్యాంగ్‌లో మనస్పర్థలు మొదలవుతాయి. చివరకు రంగరాయ శక్తివేల్‌ఆధిపత్యాన్ని కూడా అంగీకరించలేని స్థాయికి గ్రూప్ సభ్యులు చేరతారు. అమర్ మనసును పాడుచేసి, తన తండ్రి మరణానికి రంగరాయ శక్తివేలే కారకుడని అతనికి తెలియజెప్పి, అందరూ ఓ గ్రూప్‌గా మారి రంగరాయ శక్తివేల్‌ని హత్య చేయడానికి పూనుకుంటారు. అతన్ని కాల్చి లోయలో పడేస్తారు. ఆ తర్వాత ఏమైంది? రంగరాయ శక్తివేల్ మళ్లీ బతికాడా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ. **కథనం;**గ్యాంగ్‌స్టర్ కథల నేపథ్యంలో తెరకెక్కిన సినిమాలు తెలుగు, తమిళ సినిమాల్లో చాలానే ఉన్నాయి. కథ పాతదైనా దానికి మణిరత్నం మార్క్ మేకింగ్ తోడైతే ఆడియన్స్‌కి వచ్చే కిక్కే వేరు కదా. అదే ఆశించి థగ్ లైఫ్ కోసం అంతా ఎదురు చూశారు. ఈ సినిమా విషయంలో సింపుల్‌గా ఒక్క విషయం మాత్రమే చెప్పగలం. పాత కథను ఫస్ట్ హాఫ్ వరకు ఆసక్తికరంగానే నడిపించారు మణిరత్నం. సెకండాఫ్‌కి వచ్చేసరికి కాస్తంత తడబాటుపడ్డారేమోఅనిపిస్తుంది. మణిరత్నంస్థాయిమేకింగ్‌కనిపించదు. ఏదేమైనామణిరత్నం లాంటి గొప్ప దర్శకుడు తెరకెక్కించిన చిత్రంలోలోటుపాటులగురించి విశ్లేషించడం సాహసమే అవుతుంది. అందుకే వాటి జోలికి పోదలచుకోలేదు. మంచి గురించి మాట్లాడుకుంటే, స్వతహాగా మణిరత్నం సినిమాల్లో కనిపించే విభిన్నమైన మేకింగ్, మేజిక్, అలాగే నటీనటుల వైవిధ్యమైన నటన(మణిరత్నం సినిమ్లాలో మాత్రమే .ప్రేమించేవారు థగ్‌లైఫ్‌ని కూడా ఎంజాయ్ చేస్తారు.

# ఏఐతో పొంచిఉన్న ప్రమాదం. గూగుల్ డీప్‌మైండ్ సీఈవో

ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత వేగంగా, విస్తరిస్తూ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతోంది. ఈ సాంకేతికత వల్ల మానవ జీవితంలో సౌలభ్యంతో పాటు ఉద్యోగ భద్రతపై ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ తరుణంలో గూగుల్ డీప్‌మైండ్ సీఈఓ డెమిస్ హస్సాబిస్‌ఏఐ గురించి కీలకమైన అభిప్రాయాలను పంచుకున్నారు.ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయనే భయం కంటే దాన్ని




దుర్వినియోగం చేయడమే అత్యంత ప్రమాదకరమనిఆయన హెచ్చరించారు.ప్రభావం రోజుఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఎదురయ్యే సవాళ్లపై డెమిస్ హస్సాబిస్ తన ఆందోళనను స్పష్టంగా వ్యక్తం చేశారు. ఏఐ మనుషుల ఉద్యోగాలను భర్తీ చేస్తుందనే విషయం కంటే, ఈ శక్తివంతమైన సాంకేతికత దురుద్దేశాలున్న వ్యక్తుల చేతుల్లోకి వెళితే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనిఆయనఅన్నారు. ఒకవేళ అలా జరిగితే ఊహించని వినాశకర పరిస్థితులు తలెత్తుతాయని అభిప్రాయపడ్డారు. అలాంటి వారికి ఏఐ యాక్సెస్‌ను పరిమితం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత ప్రస్తుత యుగంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్నది. సాంకేతికరంగంలో వేగవంతమైన పురోగతితో పాటు, అన్ని రంగాల్లోనూ దీని ప్రభావం రోజు రోజుకు పెరుగుతోంది. ఏఐను సరైన పద్ధతిలో, నియంత్రితంగా ఉపయోగిస్తే అద్భుతమైన పనులను సులభంగా, సమర్థవంతంగా పూర్తిచేయవచ్చని పేర్కొన్నారు. అనేక రకాల పనులను ఆటోమేట్ చేయడం ద్వారా సమయాన్ని ఆదా చేయడం, ఖర్చులను తగ్గించడం సాధ్యమవుతుందని, దీనివల్ల మానవ శ్రమ మరింత ప్రయోజనకరమైన మార్గాల్లో వినియోగించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్త ఉద్యోగావకాశాలుఏఐ ప్రభావం వల్ల ముఖ్యంగా ఎంట్రీ లెవల్ వైట్ కాలర్ ఉద్యోగాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని డెమిస్‌అంగీకరించారు. సాధారణంగా చేసే చిన్న చిన్న పనులను ఏఐ టూల్స్ నిర్వహించడం వల్ల మానవులు మరింత కీలకమైన, సృజనాత్మకమైన పనులపై తమ దృష్టిని కేంద్రీకరించడానికి వీలు కలుగుతుందని ఆయన వివరించారు. దీనివల్ల మరింత నైపుణ్యంతో కూడిన కొత్త ఉద్యోగావకాశాలు పుట్టుకొస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్ దుర్వినియోగాన్ని అరికట్టడానికి ప్రపంచ దేశాలు సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలని హస్సాబిస్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పలు భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు నెలకొన్నప్పటికీ, ఏఐ శక్తి, దాని వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో దాని దుర్వినియోగాన్ని నిరోధించడానికి అంతర్జాతీయ సహకారంఅత్యంత ఆవశ్యకమని ఆయన నొక్కిచెప్పారు.

# బెంగళూరు ఘటన కలిచివేసిందన్న అనుష్క శర్మ, కమల్ హాసన్




బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ సందర్భంగా చోటుచేసుకున్న విషాదకర ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది. భారీగాజనంతరలిరావడం,నిర్వహణలో నిరక్ష్యం కారణంగా తొక్కిసలాట జరిగి పలు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు ఈ విషాద ఘటనపై స్పందించారు. స్టేడియంలోని భద్రతా చర్యలు, జన సమూహ నిర్వహణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**విరాట్‌కోహ్లి అనుష్క శర్మ స్పందన:** స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ మరియు ఆయన భార్య, ప్రముఖ నటి అనుష్క శర్మ తమ సోషల్ మీడియా వేదికలపై తీవ్ర భావోద్వేగంతో స్పందించారు. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ భార్య అనుష్క శర్మ స్పందించారు. ఆర్సీబీ యాజమాన్యం చేసిన ప్రకటనను ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. ´ఈ దురదృష్టకర సంఘటనల పట్ల మేం తీవ్ర ఆవేదన చెందుతున్నాం. అందరి భద్రత, శ్రేయస్సే మాకు అత్యంత ముఖ్యం. మృతుల కుటుంబాలకు ఆర్సీబీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోంది" అని ఆర్సీబీ యాజమాన్యం పేర్కొంది. దీనిని ఇన్‌స్టాలో పోస్టు చేసిన అనుష్క శర్మ, బ్రోకెన్ హార్ట్ ఎమోజీలను జత చేశారు. హృదయం ముక్కలైందని ఆమె రాసుకొచ్చారు. విరాట్ కోహ్లి కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగంతో స్పందించారు. ´మాటలు రావడం లేదు. తీవ్రంగా కలత చెందాను" అని పేర్కొన్నారు. సినీ ప్రముఖుల స్పందన: కమల్ హాసన్: నటుడు కమల్ హాసన్ ఎక్స్ వేదికగా విచారాన్ని వ్యక్తం చేశారు. ´బెంగళూరులో హృదయ విదారక విషాదం. ఈ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను" అని ఆయన తెలిపారు. ఆర్. మాధవన్: నటుడు ఆర్. మాధవన్ ఈ ఘటనను ఒక మేల్కొలుపుగా అభివర్ణించారు. ´ఇది చాలా హృదయ విదారకం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. దయచేసిబాధ్యతాయుతంగా, సురక్షితంగా ఉండండి. అధికారులతో నిర్ధారించుకోకుండా వదంతులను నమ్మవద్దు" అని ఆయన అన్నారు. **సోనూసూద్**వివేక్ ఒబెరాయ్: బెంగళూరులో ఐపీఎల్ సంబరాల్లో జరిగిన విషాదంతో తీవ్ర ఆవేదనకు గురయ్యాను. ఏ సంబరం కూడా ప్రాణం కంటే విలువైనది కాదు. బాధిత కుటుంబాలకు, ప్రభావితమైన వారందరికీ నా ప్రార్థనలు అని నటుడు సోనూసూద్ ట్వీట్ చేశారు. ´క్రికెట్‌లో సమష్టి ఆనందంగా ఉండాల్సిన సమయంలో ఆప్తులను కోల్పోవడం నిజంగా విచారకరం. మీ బాధలో మేం పాలుపంచుకుంటున్నాం" అని వివేక్ ఒబెరాయ్ పేర్కొన్నారు. శివరాజ్ కుమార్: విజయోత్సవ సంబరాల్లో మరణం చాలా బాధాకరం. ఈ బాధను తట్టుకునే శక్తిని ఆ దేవుడు మృతుల కుటుంబ సభ్యులకు ప్రసాదించాలి. మీ అభిమానం, మీ ప్రేమ మా కుటుంబానికి బాధ కలిగించకూడదు అని కన్నడ నటుడు శివరాజ్ కుమార్ పేర్కొన్నారు. పీఆర్కే ప్రొడక్షన్స్ నిర్ణయం:పునీత్ రాజ్‌కుమార్ భార్యఅశ్విని‌పునీత్‌రాజ్‌కుమార్‌నేతృత్వంలోని పీఆర్కే ప్రొడక్షన్స్, తమసినీవ్ర చార



కార్యక్రమాన్ని వాయిదా వేసింది. బాధిత కుటుంబాలకు సంఘీభావంగా తమ వేడుకలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ´అందమైన క్షణాలను జరుపుకుంటున్న తరుణంలో ఘోర విషాదం జరిగింది. బాధితులబాధలోమేంపాలుపంచుకుంటున్నాం. ´ఎక్కా సినిమా నుంచి´బంగిల్ బంగార్థి పాట విడుదలను వాయిదా వేస్తున్నాం" అని అశ్విని పునీత్ రాజ్‌కుమార్ తెలిపారు.



# ఓటీటీలోకి ఒక యముడి ప్రేమకథ

మలయాళంలో స్టార్ అయినా, ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల మనసుల్లో కూడా స్థిరమైన స్థానం ఏర్పరచుకున్నాడు దుల్కర్ సల్మాన్. ఆయన నటనలో ఉన్న సహజత్వం, స్క్రిప్ట్ ఎంపికలో చూపే చాకచక్యం వల్ల ఆయన సినిమాలపై ఆసక్తి స్వతహాగా పెరుగుతోంది. వచ్చింది మలయాళం నుంచే అయిన తెలుగులో మినిమం గ్యారంటీ హీరోలా మారిపోయాడు ఈ కుర్రహీరో. అయితే దుల్కర్ నటించిన మరో మలయాళ చిత్రం తాజాగా తెలుగులో ఓటీటీలోకి వచ్చేసింది. దుల్కర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం´ఒరు యమండన్ ప్రేమకథ. సంయుక్త మీనన్ కథానాయికగా నటించింది. ఈ సినిమాను తాజాగా తెలుగులో తీసుకువచ్చింది భవాని మీడియా. ఆహా ఓటీటీ వేదికగా ఈ సినిమాను ´ఒక యముడి ప్రేమకథ పేరుతో విడుదల చేసింది. ఈ సినిమా ప్రస్తుతం ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. కథ ఏంటంటేఈ చిత్రం జాన్ అలియాస్ లల్లూ (దుల్కర్ సల్మాన్) అనే పెయింటర్ కథ. జాన్ ప్రేమ వివాహం చేసుకోవాలని కలలు కంటాడు. ఒకరోజు వార్తాపత్రికలో దియా (నిఖిలా విమల్) అనే అమ్మాయి ఫోటో చూసి, ఆమెను ఇష్టపడతాడు. తన స్నేహితులతో కలిసి ఎంత ప్రయత్నించినా దియా ఆచూకీ దొరకదు. అయితే కొంతకాలం తర్వాత, దియా హత్యకు గురైందని జాన్‌కు తెలుస్తుంది. దీంతో హంతకులపై ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఆ తర్వాత ఏం జరిగింది? అసలు దియాను హత్య చేసిందెవరు? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. కడమక్కుడి అనే తీరప్రాంత గ్రామంలో జరిగే ఈ కథ, గౌరవనీయమైన కుటుంబానికి చెందిన రోజువారీ కూలీ చిత్రకారుడు లల్లును అనుసరిస్తుంది, అతను తన కులీన నేపథ్యం కంటే తన పేద స్నేహితుల సహవాసాన్ని ఇష్టపడతాడు. అభిమానులతో చుట్టుముట్టబడినప్పటికీ, లల్లు ప్రేమ కోసం వివాహం చేసుకోవాలని నమ్ముతాడు మరియు ఒక మహిళలో ఖిస్పార్క్‌ఖి కోసం వెతుకుతున్నాడు. అతని అన్వేషణ అతన్ని వార్తాపత్రికలో కనిపించిన తప్పిపోయిన వ్యక్తి దియా వద్దకు తీసుకెళుతుంది, ఇది అతని ఆసక్తిని రేకెత్తిస్తుంది. తరువాత దియాను కనుగొనడానికి అతని ప్రయాణం మరియు ఆ తర్వాత జరిగే సంఘటనలను ఈ చిత్రం పరిశీలిస్తుంది.

# భారత్ తో శాంతి చర్చలకు సిద్ధం : షెహబాజ్ షరీఫ్

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రవాదుల నరమేధానికి భారత్.. ప్రతీకారం తీర్చుకుంటోన్న ప్రస్తుత పరిస్థితుల్లో పాకిస్తాన్ సంచలన ప్రకటన చేసింది. సైనిక చర్యతో పాటు అంతర్జాతీయ వేదికలపై పాక్ దురాగతాలను భారత్ బట్టబయలు చేస్తోన్న నేపథ్యంలో అనూహ్య నిర్ణయాన్ని తీసుకుంది. భారత్ తో శాంతి చర్చలకు సిద్ధమని పాకిస్తాన్ వెల్లడించింది. జమ్మూ కాశ్మీర్, ఉగ్రవాదం సహా అన్ని అంశాలనూ చర్చల ద్వారా, శాంతియుత వాతావరణంలో పరిష్కరించుకోవడానికి సంసిద్ధత వ్యక్తం చేసింది. వివాదాలను పరిష్కరించుకోవాలని భావిస్తున్నాము. ఈ విషయాన్ని స్వయానా ఆ దేశ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు. ఉగ్రవాదం, సరిహద్దుల్లో చొరబాట్లు, వాణిజ్యం, ఇండస్ వాటర్ ట్రీటీ.. వంటి ఇతరత్రా అంశాలపై భారత్ తో కొనసాగుతున్న వివాదాలను పరిష్కరించుకోవాలని భావిస్తోన్నామని, చర్చల ద్వారానే అది సాధ్యపడుతుందని వ్యాఖ్యానించారు. ఇస్లామాబాద్ లోని అమెరికా రాయబార కార్యాలయం వద్ద ఏర్పాటైన కార్యక్రమంలో షరీఫ్ పాల్గొన్నారు. పహల్గామ్ ఉగ్రవాదుల దాడి తరువాత భారత్ పాకిస్తాన్ మధ్య తలెత్తిన యుద్ధ వాతావరణాన్ని నియంత్రించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చొరవ చూపారని ప్రశంసించారు. ఉద్రిక్తతలను తగ్గించడానికి సహకరించారని పేర్కొన్నారు.



అలాగే.. భారత్ పాకిస్తాన్ మధ్య శాంతి చర్చలు ఏర్పాటు కావడానికి కూడా డొనాల్డ్ ట్రంప్ సహకరించాలని షెహబాజ్ షరీఫ్ విజ్ఞప్తి చేశారు. త్వరలోనే వైట్ హౌస్ ఓ సానుకూల నిర్ణయంపాక్ మాజీ విదేశాంగ శాఖ మంత్రి బిలావల్ భుట్టో కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ట్రంప్ మరో అడుగు ముందుకేసి, భారత్ తో సమగ్రంగా శాంతి చర్చలు ఏర్పాటు కావడానికి సహకరించాలని షరీఫ్ కోరారు. దీనిపై త్వరలోనే వైట్ హౌస్ ఓ సానుకూల నిర్ణయాన్ని తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. గతంలోనూ శాంతి చర్చల ప్రతిపాదనను తెర మీదికి తీసుకొచ్చారు షెహబాజ్ షరీఫ్. ఇరాన్ పర్యటన సమయంలో ఈ ప్రతిపాదన చేశారు. భారత్ నిజంగా శాంతియుత వాతావరణాన్ని కోరుకుంటోన్నట్లయితే తమ ప్రతిపాదనలకు అంగీకరించాలని వ్యాఖ్యానించారు. తాము శాంతిని కోరుకుంటున్నామని, భారత్ వైఖరి ఏమిటనేది ఆ దేశ నాయకత్వం తీసుకునే నిర్ణయాలపైఆధారపడి ఉంటుందని అన్నారు. సుదీర్ఘకాలంగా రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు, యుద్ధవాతావరణానికికారణమోతగా వస్తోన్న జమ్మూ కాశ్మీర్ సహా అన్నిరకాల సమస్యలను పరిష్కరించుకోవడానికి తాము సిద్ధంగాఉన్నామనిఅప్పట్లో వెల్లడించారాయన. పహల్గామ్ ఉగ్రవాదుల దాడి తరువాత భారత్ పాకిస్తాన్ మధ్య తలెత్తిన యుద్ధ వాతావరణాన్ని నియంత్రించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చొరవ చూపారని ప్రశంసించారు. ఉద్రిక్తతలను తగ్గించడానికి సహకరించారని పేర్కొన్నారు. అలాగే.. భారత్ పాకిస్తాన్ మధ్య శాంతి చర్చలు ఏర్పాటు కావడానికి కూడా డొనాల్డ్ ట్రంప్ సహకరించాలని షెహబాజ్ షరీఫ్ విజ్ఞప్తి చేశారు.